ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

epaper.prajakalam.in
www.prajakalam.in

ప్రజా కలం


Published From Nizamabad

PRGI No.TELTEL/2010/33275


PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds
5 Lines Rs.250 only
&
Public Notice Advertising
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

సోమవారం | 28-09- 2026 | సంపుటి: 17, సంచిక: 177, నిజామాబాద్, పేజీలు: 8, వెల: 3/- | ఎడిటర్: కలకొండ రామకృష్ణ



దళారుల చేతుల్లో



పెన్షన్ చక్రం

- అంబర్‌పేట్ తాహషిల్దార్ కార్యాలయంలో ప్రైవేట్ వ్యక్తుల పాగా!
- అంతా తామై చక్రం తిప్పుతున్న దళారులు!
- వృద్ధాప్య,ఒంటరి మహిళ పెన్షన్ కోసం వందల్లో ధరఖాస్తులు...
- లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి ఎంక్వయిరీ చేస్తున్న బ్రోకర్లు
- ఏ హక్కుతో ఎంక్వరీ చేస్తున్నారు...?
- ప్రభుత్వ సిబ్బంది చేసే పనుల్లో బ్రోకర్లకు పనేంటి..?
- ఎవరిచ్చారు వీరికి అధికారం...?
- దళారులను కట్టడి చేయలేకపోతున్న ఎమ్మార్వో!
- ఇదంతా అమాయకుల వద్ద డబ్బులు గుంజడానికేనా...?
- ఇక దళారీల దందా మారదా...?
- బ్రోకర్లను నమ్మి మోసపోతున్న సామాన్య ప్రజలు...
- ఆర్డీఓ,కలెక్టర్ స్పందించాలని కోరుతున్న సామాన్య ప్రజలు

హైద్రాబాద్ సెప్టెంబర్ 27(ప్రజాకలం ప్రతినిధి)

ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకతను పెంచేందుకు ఎన్ని చట్టాలు తెచ్చినా, క్షేత్రస్థాయిలో పరిస్థితి ఏమాత్రం మారడం లేదు. ముఖ్యంగా అంబర్‌పేట్ తాహషిల్దార్ కార్యాలయంలో ప్రైవేట్ వ్యక్తుల పాగా రోజు రోజుకూ పెరిగిపోతోంది. కార్యాలయానికి వచ్చే సాధారణ ప్రజలను ఆదుకోవాల్సిన ప్రభుత్వ సిబ్బందిని కాదని,దళారులే అంతా తామై చక్రం తిప్పుతున్నారు.ఇటీవలి కాలంలో వృద్ధాప్య, ఒంటరి మహిళా పెన్షన్ల కోసం వందల్లో దరఖాస్తులు వస్తున్నాయి.నిజమైన లబ్ధిదారులకు ఈ ఫలాలను అందించాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులపై ఉంది.కానీ,ఇక్కడే అసలు కథ మొదలవుతోంది.

కార్యాలయాల చుట్టూ తిరిగే ఓపిక లేని వృద్ధులు,అమాయక మహిళలే లక్ష్యంగా ఈ దళారులు వల విసురుతున్నారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన వారిని గుర్తించేందుకు ప్రభుత్వ సిబ్బంది వెళ్లాల్సి ఉండగా, దానికి విరుద్ధంగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి దళారులే ఎంక్వయిరీ చేస్తుండడం గమనార్హం. నిరుపేదలు,వృద్ధులు,ఒంటరి మహిళల ఆకలి కేకలను తీర్చడానికి ప్రభుత్వం అందించే పెన్షన్ పథకాలు ప్రస్తుతం అంబర్‌పేట్ తాహషిల్దార్ కార్యాలయంలో దళారుల చేతుల్లో బందీ అయ్యాయి.ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన లబ్ధిదారులను గుర్తించి,వారికి న్యాయం చేయాల్సిన చోట దళారుల పెత్తనం నడుస్తుంది.

ప్రస్తుతం వృద్ధాప్య,ఒంటరి మహిళా పెన్షన్ల కోసం కార్యాలయానికి వందలాది దరఖాస్తులు అందాయి. అయితే,ఈ దరఖాస్తులను పరిశీలించి,క్షేత్రస్థాయి పరిశీలన (ఎంక్వయిరీ) చేయాల్సిన ప్రభుత్వ సిబ్బంది సీట్లలో కూర్చుంటే... దళారులు నేరుగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి ఎంక్వయిరీల పేరిట హల్చల్ చేస్తుండడం స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది.

ఎవరిచ్చారు వీరికి అధికారం..?

ప్రభుత్వ ఉద్యోగులు చేయాల్సిన అధికారిక విధుల్లో ఈ బ్రోకర్లకు పనేంటి? అసలు ఏ హక్కుతో వీరు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి ఎంక్వయిరీ చేస్తున్నారు? వీరికి ఈ అధికారం ఎవరు ఇచ్చారు? అనే ప్రశ్నలు ఇప్పుడు సామాన్య ప్రజల నుంచి గట్టిగా వినిపిస్తున్నాయి. కార్యాలయంలోని కొందరు సిబ్బంది అండదండలతోనే ఈ దళారులు బరితెగించి,లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి విచారించి ఫోటోలు తీసుకోవడం చూస్తే డబ్బులు ముట్ట చెప్పిన వారినే ఓకే చేస్తారనే వాదనలు దీనికి బలాన్ని చేకూరుస్తున్నాయి.

ఇదంతా ఎమ్మార్వోకు తెలియకుండా జరగదు అని స్థానికులు చెప్తున్నారు. కార్యాలయం చుట్టూ, నియోజకవర్గంలోనూ ఇంత బహిరంగంగా దళారీల దందా నడుస్తున్నా, స్థానిక ఎమ్మార్వో (తహసిల్దార్) వారిని కట్టడి చేయలేక పోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఇదంతా కేవలం డబ్బుల కోసమే జరుగుతోందా? అధికారిక యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం వెనుక ఉన్న మతలబు ఏంటి? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.ప్రభుత్వ సాయం కోసం వచ్చే అమాయక జనాలను బ్రోకర్లు నమ్మించి,వేలాది రూపాయలు గుంజుతూ మోసం చేస్తున్నారనే విమర్శలు ప్రజలనుండి గట్టిగానే వినిపిస్తున్నాయి.

కలెక్టర్,ఆర్డీఓ స్పందించాలి!

ఈ దళారీ వ్యవస్థకు అడ్డుకట్ట పడకపోతే నిజమైన అర్హులకు పెన్షన్లు అందే అవకాశం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా ఆర్డీఓ, జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి, అంబర్‌పేట్ తహసిల్దార్ కార్యాలయంపై ప్రత్యేక నిఘా పెట్టాలని,ప్రైవేట్ వ్యక్తుల జోక్యాన్ని అరికట్టి బాధ్యులైన సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని సామాన్య ప్రజలు కోరుతున్నారు.

కలెక్టర్ ఆదేశాలకు లెక్కలేదు..

కమిషనర్ చర్యలకు చలనం లేదు

- కూల్చిన చోటే అక్రమ నిర్మాణం జోరు!..
- కలెక్టర్ ఆదేశాలు..అమలు శూన్యం!..
- ప్రజావాణిలో మళ్లీ ఫిర్యాదు!..
- ఇంద్రేశం మున్సిపల్ అధికారుల మౌనంపై స్థానికుల ఆగ్రహం!
- చర్యలు లేకుంటే స్థానికులు ధర్నాకు హెచ్చరిక!




పటాన్‌చెరు, సెప్టెంబర్ 27 (ప్రజా కలం) ప్రతినిధి

కూల్చిన నిర్మాణం మళ్లీ లేచింది. .కలెక్టర్ ఆదేశాలు గాల్లో కలిశాయి.. ప్రజా కలం వరుస కథనాలు సైతం అధికారుల నిద్ర లేపలేకపోయాయి! ఇంద్రేశం పురపాలక సంఘం పరిధిలో సాగుతున్న ఈ వివాదాస్పద అక్రమ నిర్మాణం వ్యవహారం ఇప్పుడు జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. అధికారుల మౌనం, నిర్లక్ష్యంపై స్థానికుల్లో పేరుకుపోయిన ఆగ్రహం సెప్టెంబర్ 27న ప్రజావాణి ఫిర్యాదు రూపంలో బయటపడింది. నెలల తరబడి ఈ వ్యవహారంపై ప్రజాకలం పలు కథనాలు ప్రచురించినా, క్షేత్రస్థాయిలో ఒక్క అడుగు కూడా ముందుకు పడకపోవడం గమనార్హం..

కలెక్టర్ మాటకు విలువేది?..

కూల్చివేసిన చోటే మళ్లీ నిర్మాణం జోరందుకున్న తీరు జిల్లా అదనపు కలెక్టర్ జి. పాండు దృష్టికి వెళ్లినా, చర్యలు తీసుకుంటామన్న హామీ కేవలం మాటలకే పరిమితమైందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఉన్నతాధికారి స్థాయిలో ఆదేశాలు జారీ అయినప్పటికీ, వాటిని అమలు చేయాల్సిన కింది స్థాయి యంత్రాంగం మాత్రం పట్టించుకోకపోవడం పాలనా వైఫల్యానికి నిదర్శనమని స్థానికులు మండిపడుతున్నారు. క్షేత్రస్థాయిలో మాత్రం చలనం శూన్యం!..



ఇంద్రేశం మున్సిపల్ యంత్రాంగంపై తీవ్ర ఆరోపణలు..

ఇంద్రేశం మున్సిపల్ కమిషనర్ అజయ్ రెడ్డి, టీపీఓ విశాల్ స్థాయిలో ఇప్పటివరకు ఎలాంటి స్పష్టమైన చర్యలు కనిపించలేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

తరువాయి 2వ పేజీలో...

మేడిపల్లి ప్రభుత్వ భూమిలో భూ మాఫియా





- సర్వే నెం.103 లో యథేచ్ఛగా రియల్ వ్యాపారం
- అన్యాక్రాంతం అవుతున్నా అడిగేవారు లేరు
- నకిలీ పట్టాలతో కోట్లాది రూపాయల భూ దందా!
- రెవెన్యూ అధికారుల కనుసన్నల్లోనే జరుగుతున్నట్లు పలు ఆరోపణలు
- అధికారుల మౌనం వెనుక పలు అనుమానాలు
- ఒకే కుటుంబంలో మూడు పట్టాలు
- ఇదివరకే ఒక ఇల్లు అమ్మి సొమ్ము చేసుకున్న వైనం
- ఫిర్యాదులు అందినా అధికారుల మౌనం
- రెవెన్యూ అధికారుల ఉదాసీనతపై స్థానికుల ఆగ్రహం
- ఆర్డీవో,కలెక్టర్ కల్పించుకొని ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరుతున్న స్థానికులు



మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా/ సెప్టెంబర్ 26(ప్రజాకలం న్యూస్)

మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా మేడిపల్లి మండల కేంద్రంలో భూమాఫియా బరితెగించింది.సర్వే నెంబర్ 103లోని విలువైన ప్రభుత్వ భూమిని కబ్జాకోరులు నకిలీ పట్టాలతో యథేచ్ఛగా అన్యాక్రాంతం చేస్తున్నారు. రెవెన్యూ అధికారుల కళ్ల ముందే కోట్ల రూపాయల విలువైన సర్కారు స్థలం ప్రైవేట్ వ్యక్తుల పాలవుతున్నా, నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండటంపై స్థానికంగా తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

ఒకే కుటుంబంలో మూడు పట్టాలా?

ఈ భూదందాలో కబ్జాకోరుల అక్రమాలు పరాకాష్టకు చేరాయి.సర్వే నెంబర్ 103లోని ప్రభుత్వ భూమిని సొంతం చేసుకునేందుకు దొంగ పట్టాలను సృష్టిస్తున్నారు. ఎంతలా అంటే, ఒకే ఇంట్లో ఏకంగా మూడు పట్టాలను పుట్టించి భూమి లను కేటాయించుకోవడం ఇక్కడి అక్రమాలకు అద్దం పడుతోంది.ఈ నకిలీ పత్రాల ఆధారంగానే ప్రభుత్వ భూమిని ప్లాట్లుగా మార్చి, అమాయక ప్రజలకు అమ్మి కోట్లాది రూపాయలు వెనకేసుకుంటున్నారు.

పట్టించుకోని రెవెన్యూ అధికారులు


ప్రభుత్వ భూమి బహిరంగంగా కబ్జాకు గురవుతుండటంపై స్థానిక ప్రజలు, సామాజిక కార్యకర్తలు పలుమార్లు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న అక్రమాలను ఆధారాలతో సహా రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి ఫలితం లేకుండా పోయింది. అధికారుల ఉదాసీనత లేదా లోపాయికారీ సహకారం వల్లే భూబకాసురులు రెచ్చిపోతున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. విలువైన ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన బాధ్యత కలిగిన అధికారులే మౌనం వహించడంతో, కబ్జాదారులు మరింత రెచ్చిపోయి నిర్మాణ పనులను సైతం వేగవంతం చేస్తున్నారు.

ప్రభుత్వం ఎన్ని పట్టాలు ఇచ్చింది...


నిరుపేదలకు గతంలో ప్రభుత్వం ఎన్ని పట్టాలు మంజూరు చేసింది లబ్ధిదారులు ఎవరు? తేటతెల్లం చేయాల్సిన రెవెన్యూ అధికారులు ఆ విషయాన్ని పక్కకు పెట్టి ఇవి గతంలో ఇచ్చిన పట్టాలు మాకేంటి సంబంధం అని రెవెన్యూశాఖ అధికారులు దాటవేస్తున్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రభుత్వ భూమిని కాపాడాల్సింది పోయి కబ్జాకోరులకు సహకరిస్తున్నారనే వాదనలకు ఊతమిస్తుంది.

ఆర్డీఓ,జిల్లా కలెక్టర్ స్పందించాలి

ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులు స్పందించి, మేడిపల్లి సర్వే నెంబర్ 103 లో తక్షణమే విచారణ జరపాలని స్థానికులు కోరుతున్నారు. నకిలీ పట్టాలను రద్దు చేసి, ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవడంతో పాటు కబ్జాకోరులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వ భూమిని ప్రజా ప్రయోజనాలకు వినియోగించాలని స్థానికులు కోరుతున్నారు.



కలం కౌంటర్





మున్సిపల్ అధికారులు సీజ్ చేసిన భవనంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం





టౌన్ ప్లానింగ్ అధికారులు ఏం చేస్తున్నారని స్థానికుల ఆరోపణ

2లో

దేశ ప్రజలకు ఓటు హక్కు కల్పించింది అంబేద్కర్ యే:భీమ్ ఆర్మీ

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) దేశ ప్రజలకు ఓటు హక్కు కల్పించింది బాబా సాహెబ్ అంబేద్కర్ యే అని భీమ్ ఆర్మీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు సిద్ధ రావణ్ పేర్కొన్నారు. ఆదివారం టీఎస్ఐఐసీ కాలనీలో మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ లో భీమ్ ఆర్మీ పార్టీలో మేడ్చల్ జిల్లా భీమ్ ఆర్మీ అధ్యక్షుడు కావలి శివ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ కు చెందిన పలువురు చేరారు. ఈనందర్భంగా వారు



మాట్లాడుతూ..... మహనీయుల పేరుతో భీమార్మి ఏర్పడిందని గుర్తు చేశారు. పేద ప్రజల కోసం బాబాసాహెబ్ అంబేద్కర్ చేసిన అనేక పోరాటాలు, శాసనాలు, భారత రాజ్యాంగం రచించి నేటి పాలనకు ఆదర్శంగా ఆయన నిలిచారని గుర్తు చేశారు. భారత్ ఏక్త సంస్థ 2015 బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను సాధించే దిశగా ఆజాద్ చంద్రశేఖర్ ఏర్పాటు చేశారు. బాబా సాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తితో భీమ్ ఆర్మీ నడుస్తుందని తెలిపారు. ఎంతోమంది మహనీయులు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు సంక్షేమం కోసం కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని నొక్కి చెప్పారు. నా దేశ ప్రజలకు ఓటే ఒక ఆయుధంగా కావాలని అని నా ప్రజల కోసం నేను వేసిన బాట కొనసాగాలని కలలు కన్నారని గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో భీమ్ ఆర్మీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

త్రాగునీటి సరఫరా సమస్యను పరిష్కరిస్తాం:ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) 131 – కుత్బుల్లాపూర్ డివిజన్ పద్మా నగర్ ఫేజ్ –2తో పాటు పలు కాలనీలకు చెందిన ప్రజలు చింతల్ లోని ఎమ్మెల్యే




కార్యాలయంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ని మర్యాదపూర్వ కంగా కలిసి త్రాగునీటి సరఫరా సమస్యను విన్నవించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ మాట్లాడుతూ..... త్రాగునీటి సరఫరాలో ఎదురవుతున్న సమస్యలల్లో ప్రధాన సమస్య అయిన లో ప్రెషర్ తో త్రాగునీటి సరఫరా సమస్యను పరిష్కరించడంతోపాటు ఎత్తు ప్రాంతాలలో ఉండే కాలనీలకు త్రాగునీటిని సరఫరా చేసేందుకు అవసరమైన ఏర్పాట్లను పూర్తిచేసి త్రాగునీటి సరఫరా సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సూర్యప్రభ, డివిజన్ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాస్, ఆయా కాలనీల వాసులు, అపార్ట్మెంట్ వాసులు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ ఆదేశాలకు లెక్కలేదు.. కమిషనర్ చర్యలకు చలనం లేదు

మొదటి పేజీ తరువాయి...

అనుమతులు లేకుండా సాగుతున్న అక్రమ నిర్మాణాన్ని అడ్డుకోవాల్సిన బాధ్యత కలిగిన అధికారులే ఇలా చోద్యం చూస్తుండటంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఫైళ్లు కదలడం లేదు.. క్షేత్రస్థాయిలో ఇన్స్పెక్షన్లు జరగడం లేదు అంటూ స్థానికులు నిలదీస్తున్నారు..

ఫిర్యాదులు..హామీలు..మళ్లీ మొనమే!..



నిబంధనలకు విరుద్ధంగా, కళ్లెదుటే సాగుతున్న ఈ నిర్మాణంపై సీజ్ చేయాలని స్థానికులు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు. నిర్మాణానికి సంబంధిం చిన అనుమతులు, సెట్ బ్యాక్ నిబంధనల ఉల్లంఘన, గతంలో జరిగిన కూల్చివేత ఉదంతం.. వీటన్నింటిపై సమగ్ర విచారణ జరపాలని, ప్రభుత్వ చుట్టాలను ఉల్లంఘిస్తున్న అక్రమ నిర్మాణాన్ని వెంటనే సీజ్ చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతు న్నారు. ఇలాంటి ఫిర్యాదులు గతంలోనూ చేసినా ఫలితం శూన్య మేనని స్థానికులు వాపోతున్నారు..

వెనుక ఎవరి హస్తం?..అవినీతి అనుమానాలు!..

ఇంత భారీ ఎత్తున అక్రమ నిర్మాణం నిరాటంకంగా సాగడం వెనుక కేవలం అధికారుల నిర్లక్ష్యం మాత్రమేనా, లేక అంతకు మించి ఆర్థిక ప్రయోజనాలు, పైరవీలు పనిచేస్తున్నాయా అన్న అనుమానాలు స్థానికుల్లో బలంగా వ్యక్తమవుతున్నాయి. కూల్చివేత తర్వాత కూడా నిర్మాణం నిరాటంకంగా కొనసాగడమే ఇందుకు నిదర్శనమని కొందరు వాదిస్తున్నారు. అయితే, ఈ నిర్మాణ వ్యవహారంలో ఉన్న అధికారుల నిర్లక్ష్యం అవినీతి కచ్చితంగా నిష్పాక్షిక విచారణ ద్వారానే వాస్తవాలు బయటపడతాయని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు..

ప్రజావాణి ఫిర్యాదుతో మరో అధ్యాయం..

ఈ వ్యవహారంపై ఇప్పటికే పలు వేదికలపై ఫిర్యాదు చేసినా స్పందన కరవవడంతో, స్థానికులు తాజాగా సెప్టెంబర్ 27న ప్రజావాణిని ఆశ్రయించారు. జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి నేరుగా ఈ అంశాన్ని తీసుకెళ్లడం ద్వారా అయినా న్యాయం జరుగుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు..

ఇక సహనం చాలు.. రోడ్డెక్కేందుకు సిద్ధం!..

ప్రజావాణి ఫిర్యాదుపైనా అధికారులు కదలకపోతే ఇంద్రేశం మున్సిపల్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ధర్నాకు దిగుతామని స్థానికులు హెచ్చరిస్తున్నారు. అవసరమైతే ఉన్నతాధికారులకు, మంత్రుల దృష్టికి కూడా ఈ వ్యవహారాన్ని తీసుకెళ్తామని స్పష్టం చేస్తున్నారు. అదనపు కలెక్టర్ స్థాయి నుంచే ఆదేశాలు వచ్చినా బుట్టదాఖలవుతున్న వైనం చూస్తుంటే..ఈ ఫైలు కూడా బూజు పట్టిపోతుందా, లేక ఈసారైనా చర్యలు తప్పవా అన్న ప్రశ్న ఇప్పుడు జిల్లావ్యాప్తంగా జోరుగా చర్చనీయాంశమవుతోంది!

ప్రజా కలం తదుపరి కథనాల్లో మరిన్ని సంచలన విషయాలు, అధికారుల స్పందనలు మీ ముందుకు తీసుకురానున్నాం..

మున్సిపల్ అధికారులు సీజ్ చేసిన భవనంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం



ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

ఒకప్పుడు అక్రమ నిర్మాణమంటూ మున్సిపల్ అధికారులు సీజ్ చేసిన భవనం.. ఇప్పుడు పూర్తిస్థాయి నిర్మాణం గా మారి రాజకీయ పార్టీ కార్యాలయంగా వినియోగంలోకి రావడం కుత్బుల్లాపూర్ పరిధిలోని కృషి కాలనీలో చర్చనీయాం శంగా మారింది. సాయిబాబా నగర్ 292వ డివిజన్ పరిధి కృషి కాలనీ రోడ్డు నంబర్ 10లో రహదారి హద్దులను ఆక్రమిస్తూ నిర్మాణం చేపడుతున్నారంటూ గతంలో స్థానికులు ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. దీంతో అప్పటి కుత్బుల్లాపూర్ సర్కిల్ టౌన్‌ప్లానింగ్ అధికారులు నిర్మాణాన్ని సీజ్ చేసినట్లు స్థానికులు చెబుతున్నారు.

అక్కడితో కథ ముగిసిందనుకుంటే.. అసలు

టౌన్ ప్లానింగ్ అధికారులు ఏం చేస్తున్నారని స్థానికుల ఆరోపణ

ప్రశ్నలు ఇప్పుడే మొదలయ్యాయి!

సీజ్ చేసిన అనంతరం కూడా అదే భవనంలో నిర్మాణ పనులు కొనసాగాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. పగలు-రాత్రి తేడా లేకుండా పనులు సాగి భవనం పూర్తయిందని చెబుతున్నారు. ప్రస్తుతం అదే భవనంలో సాయిబాబా నగర్ 292వ డివిజన్ కాంగ్రెస్ కార్యాలయం ఏర్పాటు కావడంతో గతంలో జరిగిన సీజ్ చర్యపై కాంగ్రెస్ నాయకులు మున్సిపల్ అధికారులను బెదిరించారా అనే ప్రశ్న ఎదురవుతున్నాయి.

సర్కిల్ మారితే..

సీజ్ కూడా మారిపోతుందా?

గతంలో ఈ ప్రాంతం సుభాష్‌నగర్ డివిజన్ పరిధిలో ఉండగా.. అనంతరం సాయిబాబా నగర్ 292వ డివిజన్‌లోకి వచ్చి కొంపల్లి సర్కిల్ పరిధిలో చేరింది. అతే పరిపాలనా పరిధి మారినంత మాత్రాన గతంలో నమోదైన నిర్మాణ ఉల్లంఘనలపై తీసుకున్న చర్యల పరిస్థితి మారుతుందా? అన్నదే స్థానికుల ప్రధాన ప్రశ్నగా మారింది.

గతంలో జారీ చేసిన సీజ్ ఉత్తర్వులను అధికారికంగా ఎత్తివేశారా? కొత్తగా నిర్మాణ అనుమతులు మంజూరయ్యాయా? రహదారి హద్దులు, సెట్‌బ్యాక్



నిబంధనలు పరిశీలించారా? సీజ్ అనంతరం నిర్మాణ పనులు కొనసాగుతున్న సమయంలో టౌన్‌ప్లానింగ్ అధికారులు తనిఖీలు నిర్వహించారా? నిర్వహించి ఉంటే ఎలాంటి చర్యలు తీసుకున్నారు? అనే అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది.

సీజ్ చేసిన భవనానికి 'గ్రీన్ కార్పెట్' ఎవరు వేశారు?

గతంలో అధికారులు సీజ్ చేసినట్లు స్థానికులు చెబుతున్న నిర్మాణం.. ప్రస్తుతం ఎలాంటి అడ్డంకులు లేకుండా పూర్తి వినియోగంలోకి రావడంపై వారు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. అప్పట్లో రెడ్ సిగ్నల్ వేసిన నిర్మాణానికి ఇప్పుడు గ్రీన్ సిగ్నల్ ఎలా వచ్చిందని ప్రశ్నిస్తున్నారు.

ఈ నిర్మాణంపై గతంలో వివిధ సందర్భాల్లో వార్తా కథనాలు వెలువడినట్లు స్థానికులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం భవనం పూర్తికావడంతో అధికారులు అప్పట్లో తీసుకున్న చర్యలపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. సీజ్ చేసిన తర్వాత నిర్మాణ పనులు జరిగి ఉంటే వాటిని అధికారులు గుర్తించారా? గుర్తించి ఉంటే ఏ చర్యలు తీసుకున్నారు? అన్నది తేలాల్సి ఉంది. పార్టీ కార్యాలయం ఏర్పాటుతో మరింత ఆసక్తి ఇప్పటికే నిర్మాణం పూర్తికావడంతో పాటు అందులో రాజకీయ పార్టీ కార్యాలయం ఏర్పాటు కావడం ఈ వ్యవహారానికి మరో కోణాన్ని తీసుకొచ్చింది. సీజ్ చేసిన భవనం ఎలా పూర్తయింది? ఎవరి అనుమతులతో నిర్మాణం పూర్తయింది? ప్రస్తుతం ఏ ప్రాతిపదికన ఆ భవనాన్ని కార్యాలయంగా వినియోగిస్తున్నారు? అన్న ప్రశ్నలు స్థానికంగా వినిపిస్తున్నాయి. భవనం ప్రస్తుతం నిబంధనలకు అనుగుణంగా ఉందా? గతంలో జారీ చేసిన సీజ్ ఉత్తర్వులకు సంబంధించి ఏదైనా తదుపరి అనుమతి లేదా ఉత్తర్వు జారీ అయ్యిందా? వంటి అంశాలను అధికారిక రికార్డుల ఆధారంగా స్పష్టం చేయాల్సి ఉంది.



సంబంధిత అధికారులు స్పందిస్తే ఈ వ్యవహారంపై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది. రికార్డులు బయటపెడితే.. అసలు విషయం తేలేనా? ఇప్పటికైనా కొంపల్లి డిప్యూటీ కమిషనర్ స్పందించి గతంలో జరిగిన సీజ్ చర్యకు సంబంధించిన రికార్డులు, ప్రస్తుతం ఉన్న నిర్మాణ అనుమతులు, రహదారి హద్దులు, సెట్‌బ్యాక్ నిబంధనలు, భవన వినియోగానికి సంబంధించిన అనుమతులను సమగ్రంగా పరిశీలించాలని కృషి కాలనీ వాసులు కోరుతున్నారు. సీజ్ తర్వాత నిర్మాణం ఎలా పూర్తయింది, ప్రస్తుతం భవనం ఏ అనుమతుల ఆధారంగా వినియోగంలో ఉందన్న అంశాలను అధికారులు బహిర్గతం చేయాలని వారు కోరుతున్నారు.

కరెంటు కోతలు ఎత్తివేయాలి

- రైతు సంఘం ఆధ్వర్యంలో రాస్తారోకో...

- ఓవర్ లోడ్ ట్రాన్స్ఫార్మర్లకు అదనపు ట్రాన్స్ఫార్మర్లు ఇవ్వాలి,

-లో వోల్టేజ్ తో ఎండుతున్న పంటలను కాపాడాలి

-తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు గౌడ్ డిమాండ్



బొమ్మలరామారం,సెప్టెంబర్ 28(ప్రజా కలం)

కరెంటు కోతలను ఎత్తి వేయాలని తెలంగాణ రైతు సంఘం బొమ్మల రామారం మండలం,మర్యాల గ్రామ రైతు సంఘం ఆధ్వర్యంలో ఆదివారం రోజున రాస్తారోకో నిర్వహించారు ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజ్ గౌడ్ మాట్లాడుతూ కరెంటు కోతలను ఎత్తివేసి విద్యుత్ సమస్యను పరిష్కరించాలని, ప్రభుత్వం ప్రకటించిన విద్యుత్ సరఫరా సమయం పూర్తిస్థాయిలో రైతులకు అందకపోవడంతో పంటలకు సరైన నీరు అందించలేక పంటలు ఎండిపోతున్నాయని , ముఖ్యంగా జిల్లాలో లోవోల్టేజి సమస్య తీవ్రంగా ఉండటంతో వ్యవసాయ బోర్ల మోటర్లు సక్రమంగా పనిచేయకపోవడంతో తరచుగా కాలిపోతున్నాయని అన్నారు దీనితో రైతులు వేలాది రూపాయలు ఖర్చు చేసి మోటార్లకు మరమ్మత్తులు చేయించుకోవాల్సి వస్తుందని అని అన్నారు అదేవిధంగా తెగుళ్ల ప్రభావం మరియు ఎల్ ని నో వాతావరణ పరిస్థితులు కారణంగా దెబ్బతింటున్న సమయంలో పంటలకు అవసరమైన నీటిని అందించేందుకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాల్సి ఉందని పేర్కొన్నారు.నికరంగా 18 గంటలు విద్యుత్ సరఫరా చేస్తామన్న ప్రభుత్వం ప్రస్తుతము 12 గంటలు ఇస్తామన్న మాటలు నీటి మూటలుగా మారాయని అని అన్నారు రోజుకు 8 గంటలు కూడా సమయానికి కరెంటు ఇవ్వటం లేదని ఆందోళన వ్యక్తం చేశారు ఓవర్ లోడు ఉన్న ట్రాన్స్ఫార్మర్లకు అదనపు ట్రాన్స్ఫార్మర్ లివ్వాలని ఫీడర్లలో లో వోల్టేజీ సమస్యను గుర్తించి శాశ్వత పరిష్కారం చేయాలని కోరారు జిల్లా కమిటీ సభ్యులు ర్యాకల శ్రీశైలం మాట్లాడుతూ పంటలు ఎండిపోతున్న ప్రాంతాలను గుర్తించి అక్కడ రైతులకు అవసరమైన విద్యుత్ సరఫరా అందేలా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని, అత్యవసర పరిస్థితుల్లో విద్యుత్ అంతరాయం ఏర్పడితే స్పందించేలా ప్రత్యేక అధికారుల బృందాన్ని ఏర్పాటు చేసి రైతుల ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని డిమాండ్ చేశారు ఈ ధర్నా కార్యక్రమంలో జిల్లా కమిటీసభ్యులు ర్యాకల శ్రీశైలం,మాజీ ఎంపీటీసీ సందగల్ల పెద్దలు,ఈదులకంటి రాజిరెడ్డి,పెంట బోయిన కిష్ట య్య,కోరబోయిన యాదగిరి,నల్ల గొండ శంకరయ్య,ప్యారారం పాండు, బైండ్ల రామదాసు,నల్లగొండ వెంకటయ్య,గోర బొంతల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాద లోకానికి గర్వకారణం

బార్ కౌన్సిల్ వైస్ చైర్మన్ గా చెలికాని వెంకట యాదవ్

న్యాయవాదుల హృదయాల్లో చెరగని ముద్ర

మద్దిశెట్టి సామేలు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: సెప్టెంబర్ 26: ప్రజా కలం న్యూస్:

తెలంగాణ న్యాయవాద వర్గంలో తనదైన ముద్ర వేసిన, సీనియర్ న్యాయవాదిగా విశేష సేవలు అందిస్తూ తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ వైస్ చైర్మన్‌గా ఎన్నికైన చెలికాని వెంకట యాదవ్ ను ఎన్సీపీ పార్టీ ఎన్డీఏ మహాకూటమి ఎన్సీపీ జాతీయ కార్యవర్గ సభ్యులు, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మద్దిశెట్టి సామేలు హైదరాబాద్‌లో తన నివాసంలో అత్యంత ఆత్మీయంగా, ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మద్దిశెట్టి సామేలు



మాట్లాడు తూ న్యాయం కోసం నిలబడే నిఖార్స యిన గొంతు చెలికాని వెంకట యాదవ్ కేవలం న్యాయవాది మాత్రమే కాదు న్యాయం కోసం చివరి వరకు పోరాడే నిఖార్సయిన వ్యక్తిత్వం గత పది సంవత్సరాలుగా నాపై, నా పార్టీపై వచ్చిన అత్యంత క్లిష్టమైన, అనేక సవాల్‌తో కూడుకున్న కేసులను సైతం తన మేధస్సుతో, నిబద్ధతతో, చాకచక్యంగా వాదించి న్యాయం సాధించి పెట్టారు. ఆయన న్యాయ సేవలు వెలకట్టలేనివి. ఇలాంటి ఉత్తమ న్యాయవాది బార్ కౌన్సిల్ వైస్ చైర్మన్ కావడం యావత్ తెలంగాణ న్యాయవాద లోకానికే గర్వకారణం,అన్నారు. రాష్ట్రంలో న్యాయవాదుల సంక్షేమం కోసం తీసుకోవాల్సిన చర్యలు, బార్ కౌన్సిల్ ను మరింత బలోపేతం చేయడం, యువ న్యాయవాదులకు భరోసా, ఉపాధి అవకాశాలు కల్పించడం వంటి పలు కీలక అంశాలపై ఇరువురు చర్చించారు. తెలంగాణ న్యాయవాదుల ఆత్మగౌరవాన్ని మరింత బలోపేతం చేసేలా చెలికాని వెంకట యాదవ్ తన పదవీకాలంలో చరిత్ర సృష్టిస్తారని మద్దిశెట్టి సామేలు ఆకాంక్షిస్తూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నూతన కమిటీల నియామకం



మల్కాజిగిరి, సెప్టెంబరు 27 (ప్రజా కలం ప్రతినిధి): మల్కాజిగిరి ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నూతన కమిటీల నియామక సమావేశం ఆదివారం ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్ పరిధిలోని తాళ్లబస్తీ కమ్యూనిటీ హాల్‌లో జరిగింది. సమావేశానికి ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు కేశపాక రామచందర్ మాదిగ, ఎంఎస్పీ రాష్ట్ర నాయకుడు మనోహర్, జిల్లా నాయకుడు ప్రణయ్ మాదిగ, మల్కాజిగిరి మండల ఇన్‌చార్జి బచ్చల కూర స్వామి మాదిగ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మల్కాజిగిరి మండల అధ్యక్షుడిగా భోగారం పవన్ కళ్యాణ్, కార్యదర్శిగా నక్క సురేష్, డి. సురేష్ నిఖిల్ తదితరులను కమిటీ సభ్యులుగా నియమించారు. ఎంఎస్పీ మండల అధ్యక్షుడిగా యు. రామచందర్ మాదిగ, అధికార ప్రతినిధిగా చందర్‌ను నియమించారు. నూతన కమిటీలతో సంఘాన్ని మరింత పటిష్టం చేసి, రాష్ట్ర, జాతీయ కమిటీల ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమాలను ముందుకు తీసుకెళ్తామని నాయకులు తెలిపారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో చేపడుతున్న ప్రజా ఉద్యమాలను విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ నెల 7, 8 తేదీల్లో అమరావతిలో జరిగే సదస్సులను విజయవంతం చేసేందుకు మండల, జిల్లా, రాష్ట్ర కమిటీల నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో సంధిగారి నర్సింగరావు మాదిగ, తులసి సురేష్, జి. కృష్ణ, బి. కృష్ణ, బలరాం, డప్పు సాయి, రాజేష్, మైసయ్య, శ్రీహరి, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

మహేశ్వరం నియోజకవర్గ యువజన కాంగ్రెస్ కార్యనిర్వాహక సమావేశం

మహేశ్వరం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వల్లపు సుభాన్ యాదవ్

మహేశ్వరం, సెప్టెంబర్ 27 (ప్రజా కలం):

రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి, రాష్ట్ర ఇన్‌చార్జ్ సయ్యద్ ఖలీద్ అహ్మద్, కో-ఇన్‌చార్జ్ కె.ఆర్. భవ్య ఆదేశాల మేరకు మహేశ్వరం నియోజకవర్గ యువజన కాంగ్రెస్ కార్యనిర్వాహక సమావేశం నిర్వహించారు.



మహేశ్వరం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వల్లపు సుభాన్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షుడు నాగేందర్ రెడ్డి, జిల్లా ఇన్‌చార్జ్ రామ్‌చందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు సర్పంచ్ రాజు, డివిజన్ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.సమావేశంలో రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ మరింత చురుగ్గా పనిచేసే విధానం, యువతను పెద్దఎత్తున భాగస్వామ్యం చేయడం, పార్టీని సంస్థాగతంగా మరింత బలోపేతం చేయడం వంటి అంశాలపై చర్చించారు.అలాగే గిగ్ వర్కర్ల సమస్యలు, వారి హక్కులు, సంక్షేమం తదితర అంశాలపై చర్చించి, వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు యూత్ కాంగ్రెస్ తరఫున కృషి చేయాలని నిర్ణయించారు.యువతకు అండగా నిలుస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పనిచేసి యూత్ కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేయాలని నాయకులు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

మహేశ్వరం మండలంలో ఉల్లాస్ - అమ్మకు అక్షరమాల పరీక్షలు

మహేశ్వరం, సెప్టెంబర్ 27 (ప్రజా కలం):

మహేశ్వరం మండలంలో ఉల్లాస్ – అమ్మకు అక్షరమాల కార్యక్రమం కింద నిర్వహించిన పరీక్షలకు మహిళలు విశేష స్పందన చూపారు. మహిళా



సంఘాల్లో ఉన్న 1864 మంది మహిళలకు గాను 1789 మంది ఈరోజు పరీక్ష రాయడం జరిగింది. 96% హాజరు నమోదైంది.ఈరోజు నిర్వహించిన పరీక్షలో పాస్ అయిన వారికి మూడవ తరగతి పాసైన అర్హత లభిస్తుంది. వీరందరూ తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా ఓపెన్ టెన్త్ రాసుకోవడానికి అర్హత పొందుతారు. టెన్త్ పాస్ అయిన తర్వాత ఓపెన్ ఇంటర్ రాసేందుకు అర్హత ఉంటుంది. బోర్డ్ ఆఫ్ సెకండరీ, బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ వారు ఇచ్చే సర్టిఫికెట్లతో సమానమైన అర్హతను వీరు కలిగి ఉంటారు.పరీక్ష కేంద్రాలను పరిశీలించడానికి ఎస్ ఆర్ ఈ పి నుండి ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ లింగయ్య గౌడ్, డిఆర్డిఏ నుండి డి పి ఎం యాదయ్య, ఏపీఎం యాదగిరి, మండల ఏపీఎం సంతోష్ కుమార్, సీసీ సరోజ తుమ్మలూరు, మహబత్ నగర్ సెంటర్లను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో తుమ్మలూరు సర్పంచ్ అండాలు, వి వో ఏ యమున, లక్ష్మి, విజయలక్ష్మి, కవిత పాల్గొన్నారు.



బడంగ్‌పేట్ కార్యాలయంలో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

డిప్యూటీ కమిషనర్ వి. సమ్మయ్య

మహేశ్వరం,సెప్టెంబర్ 27, (ప్రజా కలం)

బాలాపూర్ మండలం బడంగ్‌పేట్ సర్కిల్-16, జీహెచ్ఎంసీ కార్యాలయంలో తెలంగాణ జాతిపిత కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను



నేడు (ఆదివారం) అధికారికంగా నిర్వహించారు.ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ వి. సమ్మయ్య కార్యాలయ అధికారులు మరియు సిబ్బందితో కలిసి బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రాంత హక్కులు, ఆత్మగౌరవం అభివృద్ధి కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన విశేష కృషిని, ఆయన ఉద్యమ స్ఫూర్తిని స్మరించుకున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆయన పోషించిన కీలక పాత్రను కొనియాడుతూ, ఆయన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నిరక్షరాస్యత నిర్మూలన లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం

నిరక్షరాస్యత నిర్మూలనకు 'ఉల్లాస్'తో ముందడుగు

గ్రామ సర్పంచ్ రాజు గొల్లూరి



మహేశ్వరం, సెప్టెంబర్ 27, (ప్రజా కలం)

నిరక్షరాస్యత నిర్మూలన లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'ఉల్లాస్' కార్యక్రమంలో భాగంగా అక్షరమాల పరీక్షలు గ్రామంలో నిర్వహించారు. మహిళలకు అక్షరజ్ఞానం అందించడంతో పాటు వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే ఉద్దేశంతో చేపట్టిన ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ రాజు గొల్లూరి హాజరై మహిళలు పరీక్ష రాస్తున్న తీరును పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలను ఆర్థికంగా, సామాజికంగా ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. సహకార సంఘాల ద్వారా మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడంతో పాటు, ప్రతి మహిళకు కనీస అక్షరజ్ఞానం ఉండాలనే ఉద్దేశంతో 'ఉల్లాస్' కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయమన్నారు. ఇప్పటివరకు కార్యక్రమంలో భాగంగా నేర్చుకున్న అక్షరాలను మహిళలు పరీక్ష రూపంలో రాయడం ఆనందంగా ఉందన్నారు. అక్షరాలు నేర్చుకోవాలనే ఆసక్తితో మహిళలు ముందుకు రావడం అభినందనీయమని, మహిళలు తలుచుకుంటే ఏదైనా సాధించగలరని ఈ కార్యక్రమం ద్వారా మరోసారి నిరూపిస్తున్నారని అన్నారు. అక్షరజ్ఞానం మహిళల రోజువారీ జీవితంలో ఎంతో ఉపయోగపడుతుందని, భవిష్యత్‌లో మరింత మంది మహిళలు ఇలాంటి కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. పరీక్షల్లో ఉత్సాహంగా పాల్గొన్న మహిళలను సర్పంచ్ ప్రత్యేకంగా అభినందించారు. మహిళా సంఘాల సభ్యులు, గ్రామ మహిళలు ఇలాంటి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని తమలోని ప్రతిభను మరింతగా పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దేశాల రాజశేఖర్, వార్డు సభ్యులు శ్రీకాంత్, రమేష్, రఘుపతి, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ లక్ష్మీనరసింహ యూత్ నూతన కమిటీ ఎన్నిక

- అధ్యక్షుడిగా గోనెమోని దేవేందర్ ముదిరాజ్

- శ్రీ లక్ష్మీనరసింహ యూత్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా



మహేశ్వరం, సెప్టెంబర్ 27 (ప్రజా కలం):

మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ జిహెచ్ఎంసి రావిరాల గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహ యూత్ యువ కమిటీ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యూత్ అధ్యక్షుడిగా గోనెమోని దేవేందర్ ముదిరాజ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులను ఘనంగా సత్కరించారు. ఉపాధ్యక్షులు: జెల్లపల్లి బాలరాజ్, పార్లకుర్ల రాజు, గోనెమోని శ్రీధర్, అందే యశ్వంత్ ప్రధాన కార్యదర్శి: గోనెమోని జయప్రకాష్ సహాయ కార్యదర్శులు: జెల్లపల్లి జగన్, పిట్టల శివశంకర్, గోనెమోని మహేష్ బాబు, మేకల యాదగిరి

కోశాధికారులు: అందే మహేష్, నక్క విక్రమ్

సాంస్కృతిక కార్యదర్శులు: పిట్టల రవి, జెల్లపల్లి దినేష్

క్రీడా కార్యదర్శులు: గోనెమోని మహేష్, గూదె కార్తీక్, రమేష్ బాబు

సోషల్ మీడియా కన్వీనర్లు: గోనమోని శ్రీకర్, పార్లకుర్ల వినీత్, గోనెమోని అభినయ్ తేజ

కార్యవర్గ సభ్యులు: పిట్టల శ్రీకాంత్, నక్క మహేష్, అందె అభిలాష్, గోనెమోని వంశీ, నీలం మహేష్, నీలం హరికృష్ణ, ఈటమోని రాజేష్, ఆకుల శివకుమార్, నక్క దీక్షిత్, గోనమోని యశ్వంత్, తలారి వంశీ, ఈటమోని నిఖిల్, నీలం రాజేష్, నరాల రణధీర్, సామ యశ్వంత్, శ్రీశైలం, పార్లకుర్ల వంశీ,



సామ రాకేష్, గోసుల ప్రవీణ్, మేకల దినేష్, గోనమోని హర్షవర్ధన్, జెల్లపల్లి అర్జున్, నీలం తరుణ్, గోనమోని ప్రశాంత్, ఉదయ్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు దేవేందర్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన యూత్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ అభివృద్ధికి, యువత సంక్షేమానికి, సేవా కార్యక్రమాలకు కృషి చేస్తామని తెలిపారు. వచ్చే సంవత్సరం వినాయక విగ్రహ దాత గా నక్క శ్రీకాంత్ యాదవ్ ను ప్రకటించారు.

ఐదు దశాబ్దాల జ్ఞాపకాలకు వేదికగా వనపట్ల పాఠశాల

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంతో సందడిగా మారిన పాఠశాల ప్రాంగణం


- రిటైర్డ్ గురువులకు ఘన సన్మానం -పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థుల హామీలు

నాగర్‌కర్నూల్ సెప్టెంబర్ 27 (ప్రజా కలం):

నాగర్ కర్నూల్ జిల్లా వనపట్ల గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. సుమారు 50 ఏళ్ల కాలంలో ఈ పాఠశాలలో విద్యనభ్యసించిన పలువురు పూర్వ విద్యార్థులు ఒకే వేదికపైకి చేరుకుని చిన్ననాటి మధుర జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. దీంతో పాఠశాల ప్రాంగణం సందడి చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో గతంలో సేవలందించి పదవీ విరమణ చేసిన పలువురు ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. తమ వద్ద విద్యనభ్యసించిన విద్యార్థులు నేడు వివిధ రంగాల్లో ఉన్నత స్థానాల్లో స్థిరపడటం ఎంతో ఆనందంగా ఉందని రిటైర్డ్ గురువులు పేర్కొన్నారు. పూర్వ విద్యార్థులంతా ఇదే ఆత్మీయతను భవిష్యత్తులోనూ కొనసాగిస్తూ పాఠశాల అభివృద్ధికి సహకరించాలని ఆకాంక్షించారు. పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు పలు హామీలు ఇచ్చారు. పాఠశాల భవనానికి రంగులు వేయిస్తానని కొట్ల నిరంజన్ రెడ్డి హామీ ఇవ్వగా, పాఠశాలలో వంటగది నిర్మిస్తానని పుట్ట తిరుపతి రెడ్డి తెలిపారు. విద్యార్థుల సౌకర్యార్థం కంప్యూటర్, ప్రింటింగ్ మిషన్ అందించడంతో పాటు పాఠశాల అభివృద్ధికి అవసరమైన



మరింత సహకారం అందిస్తామని పలువురు పూర్వ విద్యార్థులు హామీ ఇచ్చారు. అనంతరం కవి వనపట్ల సుబ్బయ్య రచించిన "మన బడికి మళ్లొద్దాం" అనే దీర్ఘకవితను గురువుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. పాఠశాలతో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ పూర్వ విద్యార్థులు పరస్పరం ఆత్మీయంగా పలకరించుకున్నారు. పూర్వ విద్యార్థుల కలయికతో పాఠశాల ప్రాంగణం పాత జ్ఞాపకాలతో కలకలాడింది. ఈ కార్యక్రమంలో మన్యప్ రెడ్డి, కొట్ల భాస్కర్ రెడ్డి, వనపట్ల సుబ్బయ్య తదితర పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మహేశ్వరంలో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్

మహేశ్వరం, సెప్టెంబర్ 27 (ప్రజా కలం):

తెలంగాణ జాతిపిత, స్వాతంత్ర్య సమరయోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ గారి 111వ జయంతి వేడుకలను మహేశ్వరం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.రంగారెడ్డి జిల్లా మహేశ్వరం పట్టణ కేంద్రంలో ఆదివారం జరిగిన ఈ కార్యక్రమాన్ని మహేశ్వరం పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి కౌకుంట్ల శ్రీనివాస్, కోశాధికారి మునగపాటి ప్రవీణ్ ముందుండి నడిపించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మునగపాటి నవీన్ కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి గజమాల వేసి ఘన నివాళులు అర్పించారు. స్వరాష్ట్రం కోసం పరితపించిన నిబద్ధత కలిగిన నాయకుడు, తెలంగాణ వాది బాపూజీ అని కొనియాడారు.ఈ వేడుకల్లో అన్ని పార్టీల నాయకులు పార్టీలకతీతంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఉపసర్పంచ్ జోరాల రమేష్, నాయకులు కర్రోళ్ల చంద్రయ్య, అంబయ్య యాదవ్, పోతర్ల సుదర్శన్ యాదవ్, ఆనందం, ప్రభాకర్, సంజీవ్, కాకి ఈశ్వర్ ముదిరాజ్, అల్లె బిక్షపతి, బంగరుగల్ల లాజర్, హాజీ బాబా, కాకి పరమేష్, రేవల్లే చంద్రమౌళి, రూకేష్, కటికల మహేందర్, దొడ్డు కృష్ణ, సున్నం కృష్ణ, పద్మశాలి సంఘం నేతలు పెంటయ్య, చంద్రయ్య, నాగరాజు, శ్రీశైలం, భాస్కర్, శ్రీనివాస్, రాజు, సుధాకర్, వెంకటేష్, శ్రీకాంత్, రమేష్, విక్రమ్, సాయి, ప్రసాద్, హరిహరన్, మూర్తి, నరసింహ, అమర్నాథ్, రాఘవేందర్, దాస శ్రీనివాస్, సంఘ సభ్యులు, గ్రామ పెద్దలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

రాయపోల్ చరిత్రకు రాష్ట్రస్థాయి గుర్తింపు.

డాక్యుమెంటేషన్ వీడియో పోటీల్లో ద్వితీయ బహుమతి.

దుబ్బాక ప్రజాకలం సెప్టెంబర్ 27.

వరల్డ్ టూరిజం డే--2026 సందర్భంగా తెలంగాణ పర్యాటక శాఖ ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్‌లోని శిల్పారామంలో నిర్వహించిన డాక్యుమెంటేషన్ వీడియో పోటీల్లో రాయపోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యువ టూరిజం క్లబ్ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ద్వితీయ బహుమతి సాధించారు. రాయపోల్ గ్రామ చారిత్రక, సాంస్కృతిక విశిష్టతలను పరిచయం చేస్తూ విద్యార్థులు రూపొందించిన డాక్యుమెంటరీకి ఈ పురస్కారం లభించింది. 11వ శతాబ్దానికి చెందిన పార్తివేశ్వర దేవాలయం, రజాకార్ల నుంచి గ్రామాన్ని రక్షించుకునేందుకు




దేశ్‌ముఖ్‌లు నిర్మించిన బురుజు, కాకతీయుల కాలం నాటి గణపతి దేవాలయం, పురాతన అక్షరలిపితో కూడిన రాతి శాసనం తదితర చారిత్రక అంశాలను విద్యార్థులు డాక్యుమెంటరీలో చక్కగా చిత్రీకరించారు. గ్రామ చరిత్రను భావితరాలకు అందించేలా రూపొందించిన ఈ వీడియోకు రాష్ట్రస్థాయిలో గుర్తింపు లభించింది. శిల్పారామంలో జరిగిన కార్యక్రమంలో పదో తరగతి విద్యార్థిని బిందుశ్రీ రాయపోల్ చారిత్రక విశేషాలను వివరించగా, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, అధికారులు అభినందించారు. విద్యార్థుల ప్రతిభను ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, గ్రామ సర్పంచ్ రాజు, గ్రామస్థులు ప్రశంసించారు. పోటీలో పాల్గొన్న విద్యార్థులతో పాటు వారికి మార్గదర్శకత్వం అందించిన ఉపాధ్యాయులు నాగరాజు, వెంకటేష్, మహేష్‌గౌడ్, మహేశ్వరిలను అభినందించారు. రాయపోల్ చారిత్రక విశిష్టతను రాష్ట్రస్థాయికి పరిచయం చేయడం గర్వకారణమని పేర్కొన్నారు.

పాల రామాగౌడ్‌కు కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు.

దుబ్బాక ప్రజాకలం సెప్టెంబర్ 27.

రాయపోల్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా మంతూర్ గ్రామానికి చెందిన పాల రామాగౌడ్ నియమితులయ్యారు. సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు తుముకుంట అంక్షారెడ్డి జారీ చేసిన నియామక ఉత్తర్వుల్లో రాయపోల్ మండల పూర్తి కమిటీని ప్రకటించారు. అందులో పాల రామాగౌడ్‌కు ఉపాధ్యక్షుడిగా అవకాశం కల్పించారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, గ్రామాల్లో కాంగ్రెస్ కార్యక్రమాలను విస్తృతంగా తీసుకెళ్లాలని నాయకత్వం సూచించింది. గతంలోనూ రాయపోల్ మండల కాంగ్రెస్ కార్యక్రమాల్లో పాల రామాగౌడ్ చురుకుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామాగౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు తుముకుంట అంక్షారెడ్డి, దుబ్బాక నియోజకవర్గ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి, మండల అధ్యక్షుడు జాల దుర్గాప్రసాద్‌తో పాటు పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.



ప్రజా కలం
సోమవారం, సెప్టెంబర్ 28, 2026

విద్యాసంస్థలలో పెరుగుతున్న ఆత్మహత్యలు

భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద యువశక్తి కలిగిన దేశంగా ఎదుగుతోంది. ఐఐటీలు, ఐఐఎంలు, వైద్య కళాశాలలు, జాతీయ స్థాయి విద్యాసంస్థల్లో ప్రవేశం కోసం లక్షలాది మంది విద్యార్థులు పోటీ పడుతున్నారు. అయితే ఈ విజయగాథల వెనుక ఒక విషాద గాథ కూడా దాగి ఉంది. ర్యాంకులు పెరుగుతున్నాయి, కోచింగ్ పరిశ్రమ విస్తరిస్తోంది, క్యాంపస్‌లు ఆధునికీకరణ చెందుతున్నాయి. కానీ విద్యార్థుల ఆత్మహత్యలు మాత్రం దేశాన్ని కలవరపెడుతున్నాయి.

ఇటీవల విడుదలైన అధికారిక గణాంకాల ప్రకారం, దేశంలోని 23 ఐఐటీలలో 2020-21 నుంచి 2024-25 మధ్య కాలంలో 45 మంది విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. వారిలో 28 మంది ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వర్గాలకు చెందినవారు. 2023-24 ఒక్క ఏడాదిలోనే 16 ఆత్మహత్యలు నమోదవడం పరిస్థితి తీవ్రతను స్పష్టం చేస్తోంది. ఐఐటి హైదరాబాద్‌లో అత్యధికంగా 7, ఐఐటి ఖరగ్‌పూర్, ఐఐటి ఢిల్లీ, ఐఐటి కాన్పూర్‌లలో చెరో 6 ఆత్మహత్యలు నమోదయ్యాయి.

ఇంకా ఆందోళనకరమైన విషయం ఏమిటంటే, గత రెండు దశాబ్దాల్లో ఐఐటీల్లో 171 ఆత్మహత్యలు, అసహజ మరణాలు నమోదైనట్లు వివిధ సమాచార హక్కు చట్టం వివరాలు, మీడియా విశ్లేషణలు సూచిస్తున్నాయి. గత పదేళ్లలో ఈ మరణాల సంఖ్య గణనీయంగా పెరిగినట్లు నివేదికలు చెబుతున్నాయి.

మరోవైపు రాజస్థాన్‌లోని కోటా నగరం దేశ విద్యార్థుల కలల రాజధానిగా గుర్తింపు పొందింది. ప్రతి ఏడాది లక్షలాది మంది విద్యార్థులు జేఈఈ, నీట్ వంటి జాతీయ స్థాయి పరీక్షలకు సిద్ధమయ్యేందుకు అక్కడికి వెళ్తున్నారు. కానీ అదే కోటా నగరం విద్యార్థుల ఆత్మహత్యలకు కూడా ప్రతీకగా మారడం బాధాకరం. వరుస విద్యార్థుల మరణాలతో కోచింగ్ సంస్కృతి, అకాడమిక్ ఒత్తిడి, మానసిక ఆరోగ్య అంశాలు జాతీయ చర్చకు వచ్చాయి.

కోటా నగరం విద్యార్థుల కలలకు మాత్రమే కాదు, కన్నీటి గాథలకు కూడా ప్రతీకగా మారుతోంది. ప్రతి ఏడాది సుమారు 2 నుంచి 3 లక్షల మంది విద్యార్థులు జేఈఈ, నీట్ వంటి జాతీయ స్థాయి పరీక్షలకు సిద్ధమయ్యేందుకు కోటాకు చేరుకుంటున్నారు. అయితే ఈ పోటీ వాతావరణం వెనుక తీవ్రమైన మానసిక ఒత్తిడి దాగి ఉంది. 2023లో కోటాలో 26 మంది కోచింగ్ విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడగా, 2024లో 17 మంది ప్రాణాలు కోల్పోయారు. 2025లో మే నెల నాటికే 14 ఆత్మహత్యలు నమోదయ్యాయి.

ఈ గణాంకాల వెనుక మరింత కలవరపెట్టే వాస్తవాలు ఉన్నాయి. కోటాలో నిర్వహించిన ఒక అధ్యయనం ప్రకారం 44 శాతం మంది విద్యార్థులు తీవ్రమైన అకాడమిక్ ఒత్తిడిని ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. 38 శాతం మంది పనితీరు తగ్గిపోతుందనే భయంతో జీవిస్తుండగా, 36 శాతం మంది ఒంటరితనంతో బాధపడుతున్నారు. 68 శాతం మంది విద్యార్థులు ఇంటి జ్ఞాపకాలతో మానసికంగా కుంగిపోతున్నట్లు వెల్లడించారు. అదే అధ్యయనంలో 60 శాతం మంది విద్యార్థులు తమ ప్రతిభను కేవలం మార్కులు, ర్యాంకుల ఆధారంగా కొలుస్తున్నారని భావిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఈ సంఖ్యలు కేవలం గణాంకాలు కావు. ప్రతి సంఖ్య వెనుక ఒక కుటుంబం ఉంది, ఒక కల ఉంది, ఒక తల్లి కన్నీరు ఉంది, ఒక తండ్రి ఆశ ఉంది. కోటా విషాదం మనకు ఒక స్పష్టమైన సందేశాన్ని ఇస్తోంది. పిల్లలు పుస్తకాలు మోసే యంత్రాలు కాదు. వారు భావోద్వేగాలు, భయాలు, ఆశలు, కలలు కలిగిన మనుషులు. ర్యాంకులు జీవితాన్ని నిర్మించవచ్చు, కానీ జీవితం కంటే గొప్ప ర్యాంకు లేదు. అందుకే పోటీతత్వంతో పాటు మానసిక దృఢత్వం, విద్యతో పాటు జీవన విలువలు, విజయం కోసం శ్రమతో పాటు వైఫల్యాన్ని ఎదుర్కొనే ధైర్యం కూడా పిల్లలకు నేర్పాల్సిన సమయం ఆసన్నమైంది.

అయితే ఇక్కడ ఒక కీలక ప్రశ్న తలెత్తుతోంది. ఈ పిల్లలు చదువులో వెనుకబడిన వారా? కాదు. వీరిలో చాలా మంది తమ పాఠశాలల్లో టాపర్లు. కుటుంబాల ఆశలు, ఉపాధ్యాయుల అంచనాలు, సమాజం సృష్టించిన పోటీ ఒత్తిడి, అపజయ భయం, ఒంటరితనం, భావోద్వేగ మద్దతు లేకపోవడం వంటి అంశాలు వారిని క్రమంగా మానసికంగా కుంగదీస్తున్నాయి.

మన విద్యా వ్యవస్థ పిల్లలకు సైన్స్ నేర్పుతోంది, గణితం నేర్పుతోంది, సాంకేతిక పరిజ్ఞానం నేర్పుతోంది. కానీ వైఫల్యాన్ని ఎలా ఎదుర్కోవాలో మాత్రం నేర్పడం లేదు. పోటీ చేయడం నేర్పుతోంది, కానీ ఓటమి తర్వాత మళ్లీ ఎలా లేవాలో చెప్పడం లేదు. మార్కుల విలువను చెబుతోంది, కానీ మానవ జీవితం విలువను గుర్తించడంలో విఫలమవుతోంది.

తల్లిదండ్రులు ఒక సత్యాన్ని గుర్తించాలి. పిల్లలు ప్రాజెక్టులు కాదు. వారు కలలు, భావోద్వేగాలు, భయాలు, ఆశలు కలిగిన మనుషులు. వారి రిపోర్ట్ కార్డులో వచ్చే సంఖ్యలు వారి సంపూర్ణ వ్యక్తిత్వాన్ని నిర్వచించలేవు. ఒక ర్యాంకు తగ్గితే పిల్లవాడి విలువ తగ్గదు. ఒక పరీక్షలో విఫలమైతే జీవితం విఫలమైనట్లు కాదు.

విద్యాసంస్థల్లో కౌన్సెలింగ్ కేంద్రాలను బలోపేతం చేయాలి. మానసిక ఆరోగ్యంపై బహిరంగ చర్చలు జరగాలి. తల్లిదండ్రులు "నువ్వు ఫస్ట్ రావాలి" అనే ఒత్తిడికి బదులుగా "ఏ పరిస్థితిలోనైనా మేము నీ వెంటే ఉంటాం" అనే భరోసా ఇవ్వాలి. ఆ ఒక్క మాట చాలా ప్రాణాలను కాపాడగలదు.

ఒక మార్కు తక్కువ వచ్చినా జీవితం ముగియదు. ఒక సీటు రాకపోయినా భవిష్యత్తు మూసుకుపోదు. ఐఐటీ, మెడిసిన్, సివిల్స్, ఐఐఎం మాత్రమే విజయానికి మార్గాలు కావు. ప్రతి మనిషిలో ఒక ప్రత్యేక ప్రతిభ ఉంటుంది. ఆ ప్రతిభను కనుగొనడమే అసలైన విద్య.

మన దేశానికి మరిన్ని టాపర్లు కావాలి. కానీ అంతకంటే ఎక్కువగా బతికి ఉన్న, నవ్వగలిగే, ఆశతో ముందుకు సాగగలిగే యువత కావాలి. ఎందుకంటే పరీక్ష మళ్లీ రాయవచ్చు. ర్యాంకు మళ్లీ సాధించవచ్చు. అవకాశం మళ్లీ రావచ్చు. కానీ కోల్పోయిన ఒక ప్రాణాన్ని మాత్రం ఎన్నటికీ తిరిగి తీసుకురాలేం. ప్రతి విద్యార్థి తన తల్లిదండ్రుల కల మాత్రమే కాదు, ఈ దేశ భవిష్యత్తు కూడా. ఆ భవిష్యత్తును కాపాడటం మనందరి బాధ్యత.



పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

- జ్ఞాపకాల బడిలో స్నేహితుల సందడి

- 29 ఏళ్ల తర్వాత ఒక్కచోట చేరిన 1996-97 బ్యాచ్

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 27 (ప్రజా కలం):

29 ఏళ్ల క్రితం ఒకే తరగతి గదిలో కూర్చొని చదువుకున్న చిన్ననాటి స్నేహితులు ఇన్నేళ్ల తర్వాత మళ్లీ ఒక్కచోట చేరి నాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ సందడి చేశారు.రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1996-97 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం బుద్వేల్‌లోని ఎస్ఎన్ఆర్ బ్యాంకెట్ హాల్‌లో ఆత్మీయంగా జరిగింది.ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయురాళ్లు ఉమాదేవి, సునీతలను పూర్వ విద్యార్థులు ఘనంగా సత్కరించారు. శాలువాలతో సన్మానించి జ్ఞాపికలు అందజేయడంతో పాటు పాదాభివందనం చేసి తమ కృతజ్ఞతను చాటుకున్నారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయురాళ్లు మాట్లాడుతూ.. తమ వద్ద చదువుకున్న విద్యార్థులంతా 29 ఏళ్ల తర్వాత కూడా అదే ఆత్మీయతతో ఒక్కచోట చేరడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. తమను గుర్తు పెట్టుకుని ఇంత ప్రేమతో సత్కరించడం జీవితంలో మరిచిపోలేని అనుభూతి అని పేర్కొన్నారు. అప్పట్లో తరగతి గదిలో అల్లరి చేసిన విద్యార్థులు నేడు బాధ్యతాయుతమైన వ్యక్తులుగా ఎదిగి తమ ముందుకు రావడం సంతోషంగా ఉందని, విద్యార్థుల అభివృద్ధే ఉపాధ్యాయులకు నిజమైన గౌరవమని తెలిపారు.పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ.. పాఠశాల రోజుల్లో విద్యతో పాటు క్రమశిక్షణ, విలువలు నేర్పిన గురువులను జీవితాంతం మరచిపోలేమన్నారు. ఎన్నేళ్లు గడిచినా బాల్య స్నేహాలు, గురువులతో ఉన్న అనుబంధం చెక్కుచెదరలేదని, ఈ ఆత్మీయ సమ్మేళనం మళ్లీ బాల్యాన్ని గుర్తు చేసిందని ఆనందం వ్యక్తం చేశారు.

కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలే నేటి తరానికి స్ఫూర్తి

పద్మశాలి, చేనేత కార్మికుల సంక్షేమానికి కేసీఆర్ ప్రభుత్వం కృషి చేసింది: వంటేరు ప్రతాప్‌రెడ్డి



గజ్వేల్: 27 సెప్టెంబర్ 2026 (ప్రజా కలం ప్రతినిధి):

తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జీవితాంతం పోరాడిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను నేటి తరం స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని గజ్వేల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్‌రెడ్డి పిలుపునిచ్చారు.కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజ్ఞాపూర్ రోడ్డులో ఉన్న ఆయన విగ్రహానికి వంటేరు ప్రతాప్‌రెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ ఆత్మగౌరవం, అణగారిన వర్గాల హక్కులు, ప్రజాస్వామ్య విలువల కోసం నిరంతరం పోరాడిన మహనీయుడని కొనియాడారు.స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొనడంతో పాటు తెలంగాణ ప్రజల హక్కులు, స్వాభిమానం కోసం ఆయన చేసిన పోరాటం చిరస్మరణీయమని అన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జీవితాన్ని అంకితం చేసిన బాపూజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని కోరారు.

చేనేత రంగానికి ప్రోత్సాహం

పద్మశాలి,చేనేత సమాజం అభ్యున్నతికి కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన సేవలను స్మరించుకోవాల్సిన అవసరం ఉందని వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేనేత రంగానికి ప్రాధాన్యతనిస్తూ నేతన్నల సంక్షేమం కోసం పలు కార్యక్రమాలు అమలు చేసినట్లు తెలిపారు.'నేతన్నకు చేయూత', 'చేనేత మిత్ర' వంటి పథకాల ద్వారా చేనేత కార్మికులకు ఆర్థిక, సామాజిక భద్రత కల్పించేందుకు చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు.

బతుకమ్మ చీరల కార్యక్రమం ద్వారా చేనేత, పవర్‌లూమ్ కార్మికులకు ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందని తెలిపారు.అలాగే చేనేత రంగంలో సాంకేతికత,నైపుణ్యాభివృద్ధి, మార్కెటింగ్,వర్క్‌షెడ్లు,కామన్ ఫెసిలిటీ సెంటర్ల అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చినట్లు వంటేరు ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు.కొండా లక్ష్మణ్ బాపూజీ చూపిన మార్గంలో నడుస్తూ తెలంగాణ ఆత్మగౌరవంతో పాటు చేనేత కార్మికుల గౌరవాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వంటేరు ప్రతాప్‌రెడ్డి, ఎమ్మెల్సీ యాదవ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ గంగిశెట్టి చందన రవీందర్,వైస్ చైర్ పర్సన్ కళ్యాణ్ కార్ పద్మబాయ్ నర్సింగ రావు, బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు,పద్మశాలి సంఘం నాయకులు,కొండా లక్ష్మణ్ బాపూజీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయ గణపతి లడ్డూ.. నాగరాజు నేత సొంతం

గణపతి లడ్డూ టోకెన్‌లో లడ్డూను కైవసం చేసుకున్న ప్రజ్ఞాపూర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు

గజ్వేల్: 27సెప్టెంబర్ 2026(ప్రజా కలం ప్రతినిధి):

సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి ఆలయంలో గణపతి నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన గణపతి లడ్డూ టోకెన్‌లో లడ్డూను గజ్వేల్-ప్రజ్ఞాపూర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు,పద్మశాలి యువజన సంఘం ప్రధాన కార్యదర్శి హనుమండ్ల నాగరాజు నేత కైవసం చేసుకున్నారు.ఈ సందర్భంగా నాగరాజు నేత మాట్లాడుతూ అయ్యప్ప స్వామి ఆలయంలో నిర్వహించిన గణపతి నవరాత్రి ఉత్సవాల్లో లడ్డూ టోకెన్ తమకు దక్కడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.అయ్యప్ప స్వామి, గణపతి స్వామి అనుగ్రహంతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు.అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నాగరాజు నేతను సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు



బొగ్గుల నరేష్, ప్రధాన కార్యదర్శి అయిత సత్యనారాయణ,అయ్యప్ప సేవా సమితి జిల్లా అధ్యక్షుడు ఎర్రం శ్రీనివాస్,ఉప్పల మెట్టయ్య,భద్రయ్య,గందే యాదగిరి, ఉప్పల కృష్ణమూర్తి,ఇల్లెందుల శ్రీనివాస్, కైలాస ప్రశాంత్,ఉమేష్,విక్రాంత్,గందే సంతోష్,ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజలకు ఉచిత వైద్య శిబిరాలు ఎంతగానో దోహదపడతాయి

డిసిసి అధ్యక్షురాలు చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి

మీర్‌పేట్, సెప్టెంబర్ 27 (ప్రజా కలం):

కాలనీలలో ఏర్పాటు చేసే ఉచిత వైద్య శిబిరాలు నిరుపేదలకు, వృద్ధులకు ఎంతగానో ఉపయోగపడతాయని, ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలని రంగారెడ్డి జిల్లా డీసీ అధ్యక్షురాలు చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అన్నారు.శేషాద్రి నగర్ కాలనీ రోడ్ నెంబర్ 5లో అసోసియేషన్ అధ్యక్షులు కాసా



సోమయ్య ఆధ్వర్యంలో, బీఎన్ రెడ్డి భ్రూంగి హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ భ్రూంగి శిరీష్ నేతృత్వంలో జరిగిన ఉచిత వైద్య శిబిరానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.వైద్యం ఖరీదైన ఈ రోజుల్లో సుదూర ప్రాంతాలకు వెళ్లలేని పేదలకు ఇలాంటి శిబిరాలు ఎంతో ఉపయోగకరమని చెబుతూ, ఈ కార్యక్రమం నిర్వహించిన నిర్వాహకులను ఆమె అభినందించారు.ఈ వైద్య శిబిరంలో సుమారు 200 మందికి పైగా వివిధ వ్యాధులకు పరీక్షలు చేయించుకుని ఉచితంగా మందులు పొందారు. డాక్టర్ భ్రూంగి శిరీష్ కుమార్‌తో పాటు వారి వైద్య బృందం బీపీ, జీఆర్‌బీఎస్, బీఎంఐ పరీక్షలతో పాటు అవసరమైన వారికి ఈసీజీ, పల్మనరీ ఫంక్షన్ టెస్టులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాదర్ గుల్, డివిజన్ అధ్యక్షులు బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నాదర్గుల్‌లో ఘనంగా గణపతి లడ్డూ వేలం

3.23 లక్షలకు గణనాథుని లడ్డూను కైవసం చేసుకున్న పన్నాల కృష్ణారెడ్డి

మహేశ్వరం, సెప్టెంబర్ 27,(ప్రజా కలం)

బాలాపూర్ మండల కేంద్రం నాదర్గుల్, జీహెచ్ఎంసీ 57వ డివిజన్ పరిధిలోని నాదర్గుల్ గ్రామంలో నవచైతన్య యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన శ్రీ గణనాథుని చేతిలోని పవిత్ర లడ్డూకు ఘనంగా వేలం నిర్వహించారు.ఈ వేలంలో



రూ. 3,23,000/- (మూడు లక్షల ఇరవై మూడు వేల రూపాయలకు) పన్నాల కృష్ణారెడ్డి లడ్డూను కైవసం చేసుకున్నారు.ఈ సందర్భంగా గణనాథుని ఆశీస్సులు గ్రామ ప్రజలందరిపై ఉండాలని, గ్రామం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నవచైతన్య యూత్ కమిటీ సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువత మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం.

దుబ్బాక ప్రజాకలం సెప్టెంబర్ 27.

రాయపోల్ మండలం వడ్డేపల్లి గ్రామానికి చెందిన బ్యాగరి నర్సయ్య మృతి చెందిన విషయం తెలుసుకున్న రాజాగారి రాజాగౌడ్ ఆదివారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించి రూ. 4 వేలు ఆర్థికసాయం అందించారు. నర్సయ్య మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. నర్సయ్య మృతి కుటుంబానికి తీరని లోటని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాజాగారి రాజాగౌడ్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. నర్సయ్య కుటుంబానికి తనవంతు సహాయంగా ఆర్థికసాయం అందించినట్లు తెలిపారు. కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, భవిష్యత్తులో కూడా అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ముందుంటామని భరోసా కల్పించారు. మృతుడి కుటుంబ సభ్యులు ఆర్థికసహాయం అందించిన రాజాగారి రాజాగౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సింలు, కృష్ణ, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

కొండా లక్ష్మణ్ బాపూజీ చిరస్మరణీయులు:

తెలంగాణ రక్షణ సేన నియోజకవర్గ ఇన్‌చార్జి కొట్టాల యాదగిరి

గజ్వేల్: 27సెప్టెంబర్ 2026 (ప్రజా కలం ప్రతినిధి):

తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, తొలి, మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు,ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఆదివారం గజ్వేల్ పట్టణ కేంద్రంలో తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో ఘనంగా



నిర్వహించారు.ఈ సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి తెలంగాణ రక్షణ సేన గజ్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జి కొట్టాల యాదగిరి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కొట్టాల యాదగిరి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనతో పాటు బహుజనుల హక్కుల కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన పోరాటాలు,త్యాగాలు చిరస్మరణీయమని కొనియాడారు. తెలంగాణ సిద్ధాంతకర్తగా,తన పదవిని సైతం తృణప్రాయంగా వదులుకుని తెలంగాణ ఉద్యమానికి బాపూజీ చేసిన సేవలు చరిత్రలో నిలిచిపోతాయని అన్నారు.తెలంగాణ ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ చూపిన మార్గం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, బాపూజీ చూపిన బాటలో నడవడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ టౌన్ యూత్ అధ్యక్షుడు కురాకుల శ్రీకాంత్,ఎక్కలదేవి ప్రవీణ్,చందు, రమేష్,స్వామి,సత్యం,ప్రశాంత్, పద్మశాలి సంఘం సభ్యులు, తెలంగాణ రక్షణ సేన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆపన్న హస్తం

బ్రెయిన్ స్ట్రోక్‌తో బాధపడుతున్న బాలరాజు గౌడ్‌కు రూ.20 వేల ఆర్థిక సాయం

గజ్వేల్: 27 సెప్టెంబర్ 2026 (ప్రజా కలం ప్రతినిధి)

ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలుస్తున్న ఆపన్న హస్త మిత్ర బృందం మరోసారి మానవత్వాన్ని చాటుకుంది. బృందం ఆధ్వర్యంలో 131వ సహాయ కార్యక్రమాన్ని ఆదివారం గజ్వేల్‌లో నిర్వహించారు.గజ్వేల్ మండలం సింగాటం గ్రామానికి చెందిన కీసరి బాలరాజు గౌడ్ ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్‌కు గురై గజ్వేల్‌లోని సన్‌రైస్ రిహాబిలిటేషన్ సెంటర్‌లో చికిత్స పొందుతున్నారు.వైద్యుల సూచన మేరకు మూడు నెలలకు పైగా చికిత్స అవసరమని చెప్పడంతో కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటోంది. భార్య,ఇద్దరు పిల్లలతో కూడిన నిరుపేద



కుటుంబానికి చికిత్స ఖర్చులు భారంగా మారడంతో సహాయం కోసం ఆపన్న హస్త మిత్ర బృందాన్ని ఆశ్రయించారు.విషయం తెలుసుకున్న బృంద సభ్యులు స్పందించి చికిత్స పొందుతున్న బాలరాజు గౌడ్‌ను పరామర్శించి,తమ వంతు సహాయంగా రూ. 20,000 నగదును అందజేశారు. అదేవిధంగా డాక్టర్ సుదర్శన్ తక్షణమే స్పందించి రూ. 3,000 ఆర్థిక సాయం అందించారు.ఈ సందర్భంగా ఆపన్న హస్త మిత్ర బృందం సభ్యులు మాట్లాడుతూ ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు తమ వంతు సహాయం అందించడం ద్వారా వారికి కొంత భరోసా కల్పించడమే తమ లక్ష్యమని తెలిపారు.బాలరాజు గౌడ్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆపన్న హస్త మిత్ర బృందం అధ్యక్షుడు పాషికంటి బాలచంద్రం,ప్రధాన కార్యదర్శి కటుకం శ్రీనివాస్, కోశాధికారి కొల్లూరి శ్యామ్ ప్రసాద్,ఉపాధ్యక్షుడు కొలిచేలిమి స్వామి,సభ్యులు రాణి,జ్యోతి, కనకరాజు, కిష్టయ్య,మహేష్,శ్రీకాంత్, డాక్టర్ సుదర్శన్,సన్‌రైస్ హాస్పిటల్ యాజమాన్యం డాక్టర్ నాగేందర్, వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

తోట భూమలింగం జ్ఞాపకార్థం అన్నదానం

పితృపక్షాల సందర్భంగా అన్నప్రసాద వితరణ

గజ్వేల్: 27 సెప్టెంబర్ 2026(ప్రజా కలం ప్రతినిధి):

కీర్తిశేషులు తోట భూమలింగం జ్ఞాపకార్థం పితృపక్షాల సందర్భంగా గజ్వేల్ పట్టణంలోని హనుమాన్ దేవాలయం వద్ద ఆదివారం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తోట భిక్షపతి మాట్లాడుతూ పితృదేవతల ఆశీస్సులు అందరికీ కలగాలని ఆకాంక్షిస్తూ అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో తృప్తినిస్తుందని, పితృపక్షాల సందర్భంగా ప్రతి ఒక్కరూ అన్నదానంతో పాటు ఇతర సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని కోరారు. కొమురవెల్లి ఆలయ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ మాట్లాడుతూ అన్నదానం మహాదానం అని అన్నారు. పితృపక్షాల సమయంలో అన్నదానం, వస్త్రదానం వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం పుణ్యప్రదమని తెలిపారు.ఆర్యవైశ్యుల సహకారంతో గజ్వేల్‌లో ఉదయం ఇందిరాపార్క్ చౌరస్తా వద్ద అల్పాహారం,మధ్యాహ్నం అంగడిపేట ఆంజనేయస్వామి ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమాల్లో పాల్గొనదలచిన వారు అమావాస్య అన్నప్రసాద వాసవి సేవా సమితి సభ్యులను సంప్రదించాలని కోరారు.కార్యక్రమంలో అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి అయిత సత్యనారాయణ, అయ్యప్ప గోశాల నిర్వాహకులు మరియాల శ్రీనివాస్,సీనియర్ నాయకులు యాదగిరి,మరియాల లింగం, సాంబయ్య,తోట భిక్షపతి,తోట కిష్టమ్మ, తోట వెంకటేష్‌తో పాటు పలువురు ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు.



కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ ఉద్యమ సింబల్



బహుజన పక్షపాతి, నిస్వార్థ నాయకుడు: ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, చైర్‌పర్సన్ చందన రవీందర్

గజ్వేల్: 27సెప్టెంబర్ (ప్రజా కలం ప్రతినిధి):

ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ గొప్ప మహనీయుడని, స్వాతంత్ర్య సమరయోధుడిగా,తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్తగా,బహుజన పక్షపాతిగా ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ గంగిశెట్టి చందన రవీందర్ అన్నారు.ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని కొండా లక్ష్మణ్ బాపూజీ చౌరస్తాలో ఉన్న ఆయన విగ్రహానికి ప్రభుత్వ లాంఛనాలతో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ గంగిశెట్టి చందన రవీందర్ హాజరై బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కొండా లక్ష్మణ్ బాపూజీ నిస్వార్థ నాయకుడిగా, స్వాతంత్ర్య సమరయోధుడిగా, తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్తగా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు.

తెలంగాణ ఉద్యమానికి ఆయన అందించిన సేవలు, బహుజనుల హక్కుల కోసం చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమని అన్నారు. తెలంగాణ ఉద్యమానికి బాపూజీ ఒక సింబల్‌గా నిలిచారని, బహుజనుల పక్షాన నిలిచిన మహనీయుడని పేర్కొన్నారు. నత్యం, అంకితభావం, నిస్వార్థ సేవ అనే ఆయన చూపిన మార్గంలో నడవడమే కొండా లక్ష్మణ్ బాపూజీకి అందించే గొప్ప నివాళి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్,వైస్ చైర్‌పర్సన్ పద్మ, బూరుగుపల్లి ప్రతాప్ రెడ్డి,యువ నాయకులు సర్దార్ ఖాన్,నర్సింగ్ రావు,కౌన్సిలర్లు కాముని మురళి,రొట్టెల శ్రీనివాస్,వివిధ పార్టీల నాయకులు, పద్మశాలి సంఘం అధ్యక్షుడు బొల్లి బత్తుల దేవదాను,చేనేత సహకార సంఘం అధ్యక్షుడు స్వర్గం రాజేశం, మార్కండేయ దేవాలయ అధ్యక్షుడు గడ్డమీద ఆంజనేయులు,పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షుడు గాడిపల్లి శ్రీనివాస్,తలకొక్కుల దుర్గాప్రసాద్, దేవులవల్లి రాజారాం,అడ్వకేట్ తలకొక్కుల రాజు,కాళీ ప్రసాద్, పద్మశాలి కుల పెద్దలు ఆడెపు బాలచంద్రం, గాడిపల్లి విజయ్,చేనేత సహకార సంస్థ ప్రతినిధి దొంతుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.అలాగే సిద్దిపేట జిల్లా యువజన సంఘం అధ్యక్షుడు గాడిపల్లి అనూప్, జిల్లా పద్మశాలి ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి దేవసాని వాసుదేవ్, పద్మశాలి సంఘం ఉపాధ్యక్షుడు కోట కిషోర్,ప్రధాన కార్యదర్శి గాడిపల్లి ఎల్లంరాజు,సంయుక్త కార్యదర్శి పాషికంటి శ్రీనివాస్,గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడు తలకొక్కుల ప్రేమ్ కుమార్,ప్రధాన కార్యదర్శి నాగరాజు నేత,ఉపాధ్యక్షులు షేర్ల నర్సింలు,రాచకొండ శ్రీనివాస్, సూర లింగం,స్వర్గం రాములు,చంద్రమౌళి, మంగళపల్లి సత్యనారాయణ,సబ్బని నరేష్,తుమ్మ ఉపేందర్,రాచకొండ మహేష్,కుడికాల రమేష్, చక్రధర్, బత్తిని నరేష్,దేవసాని పోశెట్టి,నల్ల శివకుమార్‌తో పాటు పద్మశాలి సంఘం నాయకులు, కుల పెద్దలు,వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలు ఆదర్శనీయం - జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



సంగారెడ్డి, ప్రతినిధి
సెప్టెంబర్ 27(ప్రజా కలం):

తెలంగాణ ఉద్యమ నేత, స్వాతంత్ర్య సమర యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ సామాజిక సమానత్వం, సామాజిక న్యాయం, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి చేసిన కృషి చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను సంగారెడ్డి లోని ఫ్రూట్ రీసెర్చ్ స్టేషన్ (ఎఫ్ఆర్ఎస్) వద్ద ఉన్న కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, శాసనసభ్యులు చింతా ప్రభాకర్ కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పుష్పమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ ప్రజల హక్కులు, సామాజిక న్యాయం, సమానత్వం కోసం జీవితాంతం కృషి చేసిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. సమాజంలోని అణ గారిన, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీ యమని పేర్కొన్నారు. బాపూజీ చూపిన సామాజిక న్యాయం, సమానత్వం, ప్రజాసేవ మార్గాలను నేటి తరాలు ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని కలెక్టర్ సూచించారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, సమాజంలోని అన్ని వర్గాల సమగ్ర అభివృద్ధికి సమన్వయంతో పనిచేయా లని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ కూన వనిత,జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి జగదీష్, అధికారులు, వివిధ కుల సంఘాల నాయకులు, ఉద్యోగ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నాలుగు దశాబ్దాల తర్వాత ఒక్కటైన స్నేహబంధం

-చిన్ననాటి స్నేహం.. 46 ఏళ్ల తర్వాత మళ్లీ కలయిక

- పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో జ్ఞాపకాల సందడి



గజ్వేల్ నియోజకవర్గం: 27 సెప్టెంబర్ (ప్రజా కలం ప్రతినిధి)

కాలం గడిచినా చిన్ననాటి స్నేహం చెక్కుచెదరదని నిరూపిస్తూ. 46 ఏళ్ల తర్వాత పూర్వ విద్యార్థులంతా ఒక్కచోట చేరి ఆత్మీయంగా గడిపారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం మర్కుక్ మండల పరిధిలోని పాములపర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1980--81 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం పాములపర్తి గ్రామంలో ఘనంగా జరిగింది. తోటి మిత్రుడు మురికి శ్యామ్ సుందర్ రావు స్వగృహంలో ఈ సమ్మేళనాన్ని నిర్వహించారు.దాదాపు 46 ఏళ్ల తర్వాత ఒకరినొకరు కలుసుకోవడంతో పూర్వ విద్యార్థులు భావోద్వేగానికి లోనయ్యారు. ఆప్యాయంగా పలకరించుకుంటూ ఆలైబలై చేసుకున్నారు.పాఠశాల రోజుల్లోని మధుర జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు.అప్పటి ఉపాధ్యాయులతో తమకున్న అనుబంధం,పాఠశాల రోజుల అనుభవాలు,బాల్యంలో చేసిన అల్లరి వనులను గుర్తుచేసుకుంటూ సరదాగా ముచ్చటించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ ఇన్నేళ్ల తర్వాత చిన్ననాటి స్నేహితులందరం ఒకే చోట కలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.జీవిత ప్రయాణంలో ఎవరి దారిలో వారు వెళ్లినా,పాఠశాల రోజుల స్నేహబంధం మాత్రం తమను మళ్లీ ఒక్కచోట చేర్చిందని తెలిపారు. కష్టసుఖాలను పరస్పరం పంచుకోవడం, పాత జ్ఞాపకాలను నెమరువేసుకోవడం అపురూపమైన అనుభూతిని కలిగించిందన్నారు.ఇలాంటి ఆత్మీయ సమ్మేళనాలను ప్రతి ఏటా నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు.అనంతరం పూర్వ విద్యార్థులంతా కలిసి గ్రూప్ ఫొటోలు దిగుతూ,ఆటపాటలతో సందడి చేశారు. చిన్ననాటి స్నేహబంధాలను మరోసారి గుర్తుచేసుకుంటూ రోజంతా ఆత్మీయంగా,ఆనందంగా గడిపారు.ఈ కార్యక్రమంలో ఎం.శ్యామ్ సుందర్‌రావు, అరుణ,వి.విమలమ్మ, కె.వెంకట్‌రెడ్డి, ఎం.శ్రీధర్‌రావు, ఎస్.బ్రహ్మానందరెడ్డి, కె.రామలింగారెడ్డి, కె.ఆంజనేయులు, ఎం.శ్రీనివాస్,బి.నందారెడ్డి, బి. ప్రభాకర్‌రెడ్డి,పి.నాగభూషణం, ఎం.రమేష్,బి.శంకరయ్య,శంకర్‌సింగ్, ఎండి.అర్షద్ ,జి.హనుమయ్య, లక్ష్మీనర్సింహారెడ్డి తదితర పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు..

ఓయూలో అక్టోబర్ 4న మాల విద్యార్థులు, నిరుద్యోగులు, ఉద్యోగుల సభ

రోస్టర్ సవరణ సాధన కోసం సభను విజయవంతం చేయాలి

మాల విద్యార్థి సంఘాల జేఏసీ చైర్మన్ మాదాసు రాహుల్

గజ్వేల్: 27 సెప్టెంబర్ 2026 (ప్రజా కలం ప్రతినిధి):

రోస్టర్ సవరణ సాధన కోసం అక్టోబర్ 4న హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీ ఠాగూర్ ఆడిటోరియంలో నిర్వహించనున్న మాల విద్యార్థులు, నిరుద్యోగులు,ఉద్యోగుల సభను విజయవంతం చేయాలని మాల విద్యార్థి సంఘాల జేఏసీ చైర్మన్ మాదాసు రాహుల్ పిలుపునిచ్చారు. సభకు సంబంధించిన పోస్టర్‌ను మాల సంఘాల జేఏసీ వైస్ చైర్మన్ తుమ్మ శ్రీనివాస్ ఆధ్వర్యంలో గజ్వేల్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాదాసు రాహుల్ మాట్లాడుతూ మాల సమాజ హక్కుల



పరిరక్షణకు,రోస్టర్ విధానంలో ఉన్న సమస్యల పరిష్కారానికి అక్టోబర్ 4న నిర్వహించే సభ కీలకమని అన్నారు. విద్యార్థులు, నిరుద్యోగులు, ఉద్యోగులు తమ హక్కుల సాధన కోసం ఐక్యంగా ముందుకు రావాలని కోరారు.సభకు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.మాల సంఘాల జేఏసీ వైస్ చైర్మన్ తుమ్మ శ్రీనివాస్ మాట్లాడుతూ సభను విజయవంతం చేసేందుకు ప్రతి కుటుంబం నుంచి కనీసం ఒక్కరు హాజరయ్యేలా కృషి చేయాలని కోరారు.దళిత ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చిప్పల యాదగిరి మాట్లాడుతూ రోస్టర్ పాయింట్ విధానంలో ఉన్న సమస్యల కారణంగా మాల,మాల ఉపకులాలకు ఉద్యోగ అవకాశాలు తగ్గుతున్నాయని తమ సంఘాలు భావిస్తున్నాయని తెలిపారు. రోస్టర్ పాయింట్ల సవరణ కోసం అక్టోబర్ 4న ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించే సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాల స్టూడెంట్ సంఘం రాష్ట్ర నాయకులు బత్తుల రమేష్, బత్తుల దిలీప్,దాసరి రవి, అభినవ అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు బైరం శివకుమార్,మాల మహానాడు జిల్లా సీనియర్ నాయకులు సంభగ యాదగిరి,కోడకండ్ల నర్సింలు, గాలెంక శ్రీనివాస్,పాములపర్తి స్వామి, పడాలపల్లి సుధాకర్,కప్ప భాస్కర్, సొక్కం సురేష్,నర్సన్నపేట చందు,కప్ప చంద్రం తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా మొహమ్మద్ ఖాలిద్

జగిత్యాల్ ప్రతినిధి సెప్టెంబర్ 27 (ప్రజాకలం)

జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా మెట్‌పల్లి పట్టణానికి చెందిన మొహమ్మద్ ఖాలిద్ నియమితులయ్యారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజెంగి నందయ్య ఆయనను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. గత కొన్నేళ్లుగా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి, బలోపేతం కోసం ఖాలిద్ అందించిన సేవలను గుర్తించి ఈ బాధ్యతలు అప్పగించినట్లు నందయ్య తెలిపారు. ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించి, తనపై నమ్మకం ఉంచిన మంత్రి అడ్డూరి లక్ష్మణ్ కుమార్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింహారావు, రాష్ట్ర సీనియర్ నాయకులు కొమిరెడ్డి కరంచంద్, కొమిరెడ్డి విజయ్ ఆజాద్ కు ఖాలిద్ కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.



బ్లూకోట్స్ సిబ్బంది చొరవ..

ఆత్మహత్యకు ప్రయత్నించిన యువకుడి ప్రాణాలు కాపాడిన బ్లూకోట్స్ సిబ్బంది

కానిస్టేబుల్ శ్రీనివాస్‌ను అభినందించిన జిల్లా ఎస్పీ

జగిత్యాల ప్రతినిధి సెప్టెంబర్ 27 (ప్రజాకలం):

కుటుంబ కలహాలతో మనస్తాపానికి గురై పురుగుల మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించిన 23 ఏళ్ల యువకుడిని బ్లూకోట్స్ సిబ్బంది



నమయనస్ఫూర్తితో స్పందించి ప్రాణాపాయం నుంచి కాపాడారు. కొడిమ్యాల మండలం దొంగలమర్రి చెక్‌పోస్ట్ సమీపంలో శంకర్రావుపేటకు చెందిన వంశీ పురుగుల మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించినట్లు 112కు సమాచారం అందింది. వెంటనే కొడిమ్యాల బ్లూకోట్స్ కానిస్టేబుల్ శ్రీనివాస్ సంఘటనా స్థలానికి చేరుకుని యువకుడిని కాపాడారు. అనంతరం అతడికి ధైర్యం చెప్పడంతో పాటు కుటుంబ సభ్యులతో మాట్లాడి కౌన్సెలింగ్ నిర్వహించారు. అవసరమైన వైద్య సహాయం అందేలా చర్యలు తీసుకుని యువకుడిని కుటుంబ సభ్యులకు అప్పగించారు. విధి నిర్వహణలో అప్రమత్తత, సమయస్ఫూర్తి, మానవత్వంతో స్పందించడం ప్రతి పోలీసు సిబ్బంది బాధ్యత అని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ అన్నారు. కానిస్టేబుల్ శ్రీనివాస్ వేగంగా స్పందించి విలువైన ప్రాణాన్ని కాపాడటం అభినందనీయమని పేర్కొన్నారు. ఆత్మహత్య ఏ సమస్యకూ శాశ్వత పరిష్కారం కాదని ఎస్పీ సూచించారు. కుటుంబ, ఆర్థిక, వ్యక్తిగత సమస్యలు ఎదురైనప్పుడు ఆవేశపూరిత నిర్ణయాలు తీసుకోకుండా కుటుంబ సభ్యులు, స్నేహితులు లేదా నిపుణుల సహాయం తీసుకోవాలని సూచించారు.

భగత్‌సింగ్ స్ఫూర్తితో విద్యార్థుల హక్కుల కోసం పోరాటాన్ని ఉధృతం చేస్తాం.

ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలి -- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు రజనీకాంత్ .

సంగారెడ్డి, ప్రతినిధి

సెప్టెంబర్ 27(ప్రజా కలం):

సంగారెడ్డి జిల్లాలో స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈరోజు జిల్లా విస్తృత స్థాయి సమావేశాలు నిర్వహించారు. రేపు భగత్‌సింగ్ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన ఈ సమావేశంలో విద్యార్థుల సమస్యలు, ప్రభుత్వ విద్యారంగంలో చోటుచేసుకుంటున్న మార్పులు, స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్, ప్రభుత్వ పాఠశాలలు, పాలిటెక్నిక్ విద్య తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రజనీకాంత్ మాట్లాడుతూ, భగత్‌సింగ్ కేవలం స్వాతంత్ర్య సమరయోధుడు మాత్రమే కాదని, శాస్త్రీయ ఆలోచన, సమానత్వం, సామాజిక న్యాయం కోసం పోరాడిన గొప్ప యువకుడని అన్నారు. భగత్‌సింగ్ స్ఫూర్తితో విద్యార్థుల హక్కుల కోసం ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు. రాష్ట్రంలో ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాల్సిన సమయంలో పాఠశాలల ఏకీకరణ పేరుతో ప్రభుత్వ పాఠశాలల సంఖ్యను భారీగా తగ్గించే చర్యలు విద్యార్థుల్లో ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు. 27 వేల ప్రభుత్వ పాఠశాలలను సుమారు 4 వేల పాఠశాలలకు పరిమితం చేసే ప్రతిపాదనపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేద, మధ్యతరగతి విద్యార్థులకు సమీపంలోనే నాణ్యమైన ప్రభుత్వ విద్య అందుబాటులో ఉండేలా చూడాలని కోరారు. స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను సకాలంలో విడుదల చేయాలని, విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటం ఆడకుండా పెండింగ్‌లో ఉన్న నిధులను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేసింది. ఫీజులు చెల్లించలేక విద్యార్థులు విద్యకు దూరమయ్యే పరిస్థితి రాకుండా ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలని నాయకులు అన్నారు. అదేవిధంగా పాలిటెక్నిక్ విద్యను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలను నిర్వీర్యం చేసే లేదా ప్రైవేటీకరణకు దారితీసే విధానాలను విద్యార్థి సంఘాలు వ్యతిరేకిస్తాయని తెలిపారు. పేద, మధ్యతరగతి విద్యార్థులకు డిప్లొమా ద్వారా సాంకేతిక విద్య మరియు ఉన్నత విద్యకు లభిస్తున్న అవకాశాలను కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు జయరాజు మాట్లాడుతూ, విద్యార్థుల సమస్యలపై ఉద్యమాలను మరింత విస్తృతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ విద్య, విద్యార్థుల హక్కులు, సామాజిక న్యాయం కోసం ఎస్ఎఫ్ఐ ఎల్లప్పుడూ ముందుండాలని, భగత్‌సింగ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని యువతలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలని అన్నారు.



ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ నాయకులు కృపసాగర్, ప్రేమ్‌దాస్, ముస్కాన్, మహేశ్వరి తదితరులతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులు పాల్గొన్నారు. భగత్‌సింగ్ జయంతిని పురస్కరించుకుని విద్యార్థుల హక్కుల కోసం పోరాటాన్ని మరింత ఉధృతం చేయాలని సమావేశం పిలుపునిచ్చింది.

ఘనంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

మహనీయుల ఆశయాలను కొనసాగించాలి

అదనపు కలెక్టర్ బి. రాజా గౌడ్

జగిత్యాల ప్రతినిధి సెప్టెంబర్ 27 (ప్రజాకలం):

జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఆదివారం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాజా గౌడ్ కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి



పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. తెలంగాణ తొలిదశ ఉద్యమ నాయకుడు, స్వాతంత్ర్య సమరయోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు చిరస్మరణీయమన్నారు. నిజాం పాలనలో వందేమాతరం పాడినందుకు శిక్షలు ఎదుర్కొన్న సమయంలో బాధితుల తరఫున న్యాయవాదిగా వాదించి ఎంతోమంది ప్రాణాలను కాపాడిన యోధుడని కొనియాడారు. బహుజన రాజ్యాధికారమే ధ్యేయంగా పోరాడిన ఆయన.. ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో మంత్రి పదవికి సైతం స్వచ్ఛందంగా రాజీనామా చేశారని గుర్తుచేశారు. చివరి శ్వాస వరకు తెలంగాణ కోసం పోరాడిన మహనీయుడని అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను కొనసాగించడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి, జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

ఇంక్రిమెంట్లతో పాటు ప్రొబేషన్ డిక్లేర్ చేయాలి

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి సెప్టెంబర్ 27 (ప్రజాకలం) హైకోర్టు మధ్యంతర ఉత్తర్వుల మేరకు వార్షిక ఇంక్రిమెంట్ల మంజూరుతో పాటు ప్రొబేషన్ పీరియడ్‌ను డిక్లేర్ చేయాలని కోరుతూ రెగ్యులర్ అయిన మినిమం టైమ్ స్కేల్ (ఎంటీఎస్) ఉద్యోగులు తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ కమిషనర్‌కు, సీసీఈ జాయింట్ డైరెక్టర్ ప్రొఫెసర్ పి. బాల భాస్కర్‌కు శనివారం వినతిపత్రాలు సమర్పించారు. స్లెట్, సెట్, నెట్, పీహెచ్‌డీ వంటి అర్హతలు కలిగిన అభ్యర్థులను ప్రభుత్వం 2023 మేలో రెగ్యులర్ చేసిందని తెలిపారు. అయితే కొందరికి ఇప్పటివరకు రెండో, మూడో వార్షిక ఇంక్రిమెంట్లు మంజూరు కాలేదని, ప్రొబేషన్ పీరియడ్‌ను కూడా డిక్లేర్ చేయలేదని పేర్కొన్నారు.ఈ విషయంపై సీసీఈ నుంచి స్పందన లేకపోవడంతో కొందరు రెగ్యులర్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు హైకోర్టును ఆశ్రయించగా, వార్షిక ఇంక్రిమెంట్లతో పాటు ప్రొబేషన్ పీరియడ్‌ను డిక్లేర్ చేయాలని కోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిందని గుర్తుచేశారు. ఈ ఉత్తర్వులను వెంటనే అమలు చేయాలని కోరారు.హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం యాంటీసిడెంట్ల జారీ, అసిస్టెంట్ ప్రొఫెసర్ల అర్హతలు తదితర అంశాలను పరిశీలిస్తున్నామని జేడీ ప్రొఫెసర్ బాల భాస్కర్ తెలిపారు. కళాశాల విద్యా కమిషనర్ అల్లంరాజు శ్రీదేవసేన ఐఏఎస్ ఆధ్వర్యంలో వార్షిక ఇంక్రిమెంట్లతో పాటు ప్రొబేషన్ పీరియడ్‌ను డిక్లేర్ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో జీసీటీఏ నాయకులు రమేశ్, బ్రిజేశ్, రాజు, కే. వేంకయ్య, జయరాజు తదితరులు పాల్గొన్నారు.



మెట్‌పల్లిలో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి



మెట్‌పల్లి టౌన్ ప్రతినిధి సెప్టెంబర్ 27 (ప్రజాకలం): తెలంగాణ జాతిపిత ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి వేడుకలను మెట్‌పల్లి పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో, మున్సిపల్ పాలకవర్గం సౌజన్యంతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, కమిషనర్ శ్రీనివాస్ గౌడ్, పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షుడు ధ్యావనపెల్లి రాజా రాం తదితరులు బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ లింబాద్రి మాట్లాడుతూ తెలంగాణ ప్రజల హక్కులు, ఆత్మగౌరవం కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితాంతం పోరాడిన స్వాతంత్ర్య సమరయోధుడని అన్నారు. కమిషనర్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ కోసం ఆయన తన జీవితాన్ని అంకితం చేశారని పేర్కొన్నారు. పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షుడు రాజారాం మాట్లాడుతూ వెట్టి చాకిరీ, సామాజిక వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన బాపూజీ సేవలు చిరస్మరణీయమని అన్నారు. కార్యక్రమంలో సంకు ఆనంద్, గుంటుక గౌతమ్, భీమనాతి సత్యనారాయణ, మర్రి సహదేవ్, ధర్మపురి వేణుగోపాల్, ధ్యావనపెల్లి గణేష్, గజం రవి, కౌన్సిలర్లు నునుగొండ నరేశ్, బత్తుల నరేశ్, పూదారి సుధాకర్ గౌడ్, వంగరి విజేందర్, వాసాల నరేష్, బేతు భాస్కర్, గోనె భూమయ్య, ఎనుగందుల హనుమాన్లు, మర్రి భాస్కర్‌తో పాటు పద్మశాలి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చర్చ్ ఆఫ్ సౌత్ ఇండియా

80వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



జగిత్యాల ప్రతినిధి సెప్టెంబర్ 27 (ప్రజాకలం) చర్చ్ ఆఫ్ సౌత్ ఇండియా (సి ఎస్ ఐ) 80వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా క్రైస్తవ విశ్వాసులకు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. ఈ సందర్భంగా చర్చి ఆఫ్ సౌత్ ఇండియా మరింత అభివృద్ధి చెందాలని, ప్రజలకు సేవలు అందిస్తూ సమాజ శ్రేయస్సు కోసం ముందుకు సాగాలని జగిత్యాల సీఎస్ఐ వెస్లీ చర్చిలో జరిగిన కార్యక్రమంలో ఫాస్టోట్ చైర్మన్ యం. లక్ష్మన్ జాకోబ్ ఆకాంక్షించారు. 80 ఏళ్లుగా విశ్వాసం, సేవ, సామాజిక బాధ్యతలతో ముందుకు సాగుతున్న సి ఎస్ ఐ సంఘానికి దేవుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించారు. ఈ ప్రత్యేక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం ఆరాధన అనంతరం యం. లక్ష్మన్ జాకోబ్ కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

తోటి మిత్రునికి 50 వేల ఆర్థిక సహాయం అందజేత

-పదవ తరగతి 1983--84 బ్యాచ్ మిత్రుల ఆధ్వర్యంలో




ఎండపల్లి, సెప్టెంబర్ 27 : (ప్రజా కలం ప్రతినిధి) మండలంలోని గొడిశెల పేట గ్రామానికి చెందిన తంగెళ్లపల్లి చక్రపాణి కుటుంబానికి అండగా నిలిచిన టెన్త్ క్లాస్ మిత్రులు జమ చేసిన 50.000 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.

తంగెళ్లపల్లి చక్రపాణి కుటుంబానికి ఆయనతో చదువుకున్న టెన్త్ క్లాస్ మిత్రులు అండగా నిలిచి 10 వ తరగతి మిత్రులు అందరు కలిసి 50 వేల రూపాయలు జమ చేసి ఇటీవల చక్రపాణి అనారోగ్యం తో మరణించాడు.

దివంగతు డైన చక్రపాణికి ఇద్దరు కూతుర్లు ఉండగా ఆ కుటుంబానికి మానవతా దృక్పథం తో ఆర్థిక సహాయం చేయాలని చక్రపాణితో ఎండపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 1983-84 బ్యాచ్ టెన్త్ చదివిన తోటి స్నేహితులు సంకల్పించారు. ఈ క్రమం లో అతని మిత్రులైన టెన్త్ క్లాస్ మిత్రులందరు కలిసి 50వేల ఆర్థిక సహాయం చేయడానికి ముందుకు వచ్చిన వారిలో గంధం రాజయ్య, పుప్పాల శ్రీనివాసరావు, సింహరాజు రాధా కిషన్, వైద్య వెంకటేశ్వర్లు, గంద్ర రాజేందర్ రావు, సింగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, తోడేటి మల్లేశం, లక్ష్మణ్ కుమార్, బద్దెనపల్లి లచ్చన్న, గుర్రం జనార్ధన్, బద్రి రవీందర్, గుంత సదాశివ్, గుంత శ్రీనివాస్, తోడేటి మురళి, సింహరాజు శ్రీనివాస్, గుర్రం శంకరయ్య, జైన రాజు, సాన మారుతి, నందయ్య, గుర్రం నంది రెడ్డి, దేవి రాజ మల్లయ్య తో పాటు మొత్తం 21 మంది మిత్రులు తమ వంతుగా రూ.50 వేలు జమ చేసి అట్టి సొమ్మును చక్రపాణి భార్య, అతని కుమార్తెలకు ఆదివారం రోజున ఆ గ్రామానికి వెళ్లి తోడేటి మురళి, వైద్య వెంకటేశ్వర్లు, గుర్రం నంది రెడ్డి, గంద్ర రాజేందర్ రావు సింహరాజు శ్రీనివాస్, టెన్త్ క్లాసు మిత్రబృందం సభ్యులు అందజేశారు. ఈ సందర్భంగా చక్రపాణి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

మెట్ పల్లి కెమెరా క్లబ్ ఎన్నికలు ఉత్కంఠభరితం

మెట్ పల్లి టౌన్ ప్రతినిధి సెప్టెంబర్ 27 (ప్రజాకలం) మెట్ పల్లి కెమెరా క్లబ్ అసోసియేషన్ పట్టణ, మండల ఎన్నికలు ఉత్కంఠభరితంగా జరిగాయి. అధ్యక్ష,



ప్రధాన కార్యదర్శి, ఉపాధ్యక్ష, కోశాధికారి పదవులకు బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలు నిర్వహించారు. అనంతరం ఓట్ల లెక్కింపు చేపట్టారు. ఎన్నికల్లో అధ్యక్షుడిగా జోగ జ్ఞానేశ్వర్, ప్రధాన కార్యదర్శిగా అల్లే మనోజ్, ఉపాధ్యక్షుడిగా ఎండీ అజారుద్దీన్, కోశాధికారిగా చిలువరి మహేష్ గౌడ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర, జిల్లా కమిటీ సభ్యులు విజేతలను ప్రకటించి నియామక పత్రాలు అందజేశారు. అనంతరం సభ్యులు నూతనంగా ఎన్నికైన వారిని శాలువాలతో సన్మానించారు.

కొండా లక్ష్మణ్ బాపూజీకి ఎమ్మెల్యే సంజయ్ నివాళి



మెట్ పల్లి టౌన్ ప్రతినిధి సెప్టెంబర్ 27 (ప్రజాకలం) కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన ప్రజాసేవను, తెలంగాణ కోసం ఆయన సాగించిన పోరాటాన్ని ఎమ్మెల్యే సంజయ్ స్మరించుకున్నారు. బాపూజీ ఆశయాలను నేటి తరం ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని ఆయన పేర్కొన్నారు.

తమ పై చేస్తున్న ఆరోపణలు అవాస్తవం

నిరూపించకుంటే చట్టపరమైన చెరువు తప్పవు:

బెల్లంపల్లి మున్సిపల్ చైర్పర్సన్ దావా స్వాతి రమేష్

బెల్లంపల్లి టౌన్, సెప్టెంబర్ 27, (ప్రజాకలం) ప్రతినిధి..

ఇటీవల బెల్లంపల్లి 6వ వార్డ్ కౌన్సిలర్ రజిత తమ దంపతులపై చేసిన అసత్య ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ దావా స్వాతి రమేష్ పేర్కొన్నారు. మాపై చేస్తున్న ఆరోపణపై రుజువులు ఉంటే చూపాలని 24 గంటలు ఆమెకు సమయం ఇచ్చామన్నారు.కానీ ఇంతవరకు 6వవార్డ్ కౌన్సిలర్ రజిత చేసిన ఏ ఒక్క ఆరోపణలకు ఆధారాలు చూపలేదన్నారు. ఆర్పి కి సంబంధించిన విషయం మెప్మా అధికారులు చూసుకుంటారన్నారు. కౌన్సిలర్ రజితను తన భర్త కాంగ్రెస్ పార్టీలోకి రావాలని ఇబ్బందులకు గురిచేసారని చేస్తున్న ఆరోపణలు అవాస్తవమన్నారు.ఆమె మాజీ ఎమ్మెల్యే నా,లేదా మేయర్ నా ఆమె కాంగ్రెస్ పార్టీ లోకి వస్తె పార్టీకి వచ్చే లాభం ఏంటి అని అన్నారు. ఊరికనే బెల్లంపల్లి ఎమ్మెల్యే,కాంగ్రెస్ నాయకులపై బురద జల్లే కార్యక్రమం చేపడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నిజాం, నెల్లి రమేష్, శంకర్ సింగ్,మాజీ బెల్లంపల్లి కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ కంకటి శ్రీనివాస్, కౌన్సిలర్స్ తదితరులు పాల్గొన్నారు..



పర్యాటక యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యాటక దినోత్సవం..

ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 27(ప్రజా కలం ప్రతినిధి)

జగిత్యాల జిల్లా పర్యాటక యువజన క్రీడల శాఖ వారి ఆధ్వర్యంలో ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా మండల స్థాయిలో నిర్వహించిన వ్యాసరచన, ఉపన్యాస పోటీలలో విజేతలుగా నిలిచిన పిఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇబ్రహీంపట్నం ప్రతిభ చాటిన బి.మయూరి 10వ తరగతి,



కే.జయంత్ 9వ తరగతి విద్యార్థులు జగిత్యాల నియోజక వర్గశాసన సభ్యులు సంజయ్ కుమార్.అదనపు కలెక్టర్ శ్రీ రాజాగౌడ్, జిల్లా పర్యాటక అధికారి రవికుమార్, జిల్లా సంక్షేమ అధికారి. భాస్కర్, రాయికల్ మున్సిపల్ చైర్మన్ రవి, జగిత్యాల జిల్లా విద్యాధికారి కె.రాము. ఆలయ కమిటీ చైర్మన్ మచ్చ శ్రీధర్.చేతుల మీదుగా మెడల్స్, ప్రశంసా పత్రాలతో శ్రీ చెన్నకేశవనాథ ఆలయం త్రికూటాలయం రాయికల్ లో సన్మానం పొందారు. ఈ సందర్భంగా గైడ్ టీచర్ కటుకం కవిత. చిన్నారులు. జయంత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మ్యాకల రాజన్న పాఠశాల ఉపాధ్యాయ బృందం పలువురు అభినందించారు.

ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి..

మల్లాపూర్, సెప్టెంబర్ 27 (ప్రజా కలం ప్రతినిధి):

తెలంగాణ ఉద్యమ నాయకుడు, స్వాతంత్ర్య సమరయోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి వేడుకలను మల్లాపూర్ మండల కేంద్రంలో పద్మశాలి సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.



ఈ సందర్భంగా బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు మాట్లాడుతూ నిజాం వ్యతిరేక పోరాటంతో పాటు తెలంగాణ ఉద్యమాల్లో బాపూజీ పోషించిన పాత్ర చిరస్మరణీయమన్నారు. చేనేత కార్మికుల సంక్షేమం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషిని కొనియాడారు. కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మణ్,మాట్ల సోమయ్య, ఉపసర్పంచ్ గడ్డం సోమారెడ్డి, మాట్ల సోమయ్య, సాంబరి శంకర్, సిరిపురం రవీందర్, శరత్ గౌడ్, నూతి పెల్లి రాజాం, తదితరులు పాల్గొన్నారు.

గుండంపల్లిలో వయోజన విద్య పరీక్ష

మల్లాపూర్, సెప్టెంబర్ 27 (ప్రజా కలం ప్రతినిధి)

మండలంలోని గుండంపల్లి గ్రామ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఉల్లాస్--నవభారత్ సాక్షరత కార్యక్రమంలో భాగంగా గ్రామ మహిళా సంఘాల



సభ్యులకు వయోజన విద్య పరీక్షను నిర్వహించారు. చదువు పట్ల ఆసక్తి ఉన్న మహిళలను ప్రోత్సహించడంతో పాటు, వారిలో అక్షరాస్యతను పెంపొందించాలనే ఉద్దేశంతో ఈ పరీక్ష నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల సభ్యులు ఉత్సాహంగా పరీక్షకు హాజరై తమకు తెలిసిన విద్యా పరిజ్ఞానాన్ని పరీక్షించుకున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అక్షరాస్యతను పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దప్పుల పద్మ నర్సయ్య, వీఓఏ నావభారతి, వీఓ గుర్రాల వనిత తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులుగా నరేందర్, మాధురి

మల్లాపూర్, సెప్టెంబర్ 27, (ప్రజా కలం ప్రతినిధి)

జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ట్రస్మా ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మల్లాపూర్ మండలానికి చెందిన సింగు నరేందర్, మాధురిలకు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు దక్కాయి. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ చేతుల మీదుగా పురస్కారాలు అందించి ఘనంగా సన్మానించారు. విద్యార్థుల చదువులు, అభివృద్ధికి చేసిన కృషికి ఈ గౌరవం దక్కింది. కార్యక్రమంలో డీఈఓ రాము, ట్రస్మా మండల అధ్యక్షుడు సీబీ అనిల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.



గొర్రెలు మేకలకు బీమా పథకం చారిత్రాత్మకం

-సీఎం చిత్రపటానికి పాలాభిషేకం
-ఎమ్మెల్యే విజయ రమణారావు
చొరవతోనే పథకం అమలు
-యాదవ సంఘాల నేతల హర్షం



పెద్దపల్లి,సెప్టెంబర్ 27:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

రాష్ట్రంలో గొర్రెలు,మేకల పెంపకందారుల ఆర్థిక భరోసా కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన బీమా పథకం జీవాల కాపరుల జీవితాల్లో కొత్త వెలుగులు నింపిందని గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు.కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద ఆదివారం గొర్రెలు,మేకల పెంపకందారులు,యాదవ సంఘాల నాయకులు ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తూ సీఎం రేవంత్ రెడ్డి,మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ మారం తిరుపతి యాదవ్,జిల్లా అధ్యక్షుడు మేకల మల్లేశం యాదవ్,వర్కింగ్ ప్రెసిడెంట్ సంధనవేణి రాజేందర్ యాదవ్‌లు మాట్లాడుతూ వ్యాధులు,ప్రమాదాలు,విషాహారం లేదా కుక్కల దాడి వల్ల జీవాలు మృతి చెందితే పెంపకందారులు తీవ్ర ఆర్థిక నష్టాల్లో కూరుకుపోయేవారని గుర్తుచేశారు. ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించే దిశగా ప్రభుత్వం బీమా సౌకర్యం తీసుకురావడం అభినందనీయమన్నారు.శనివారం కరీంనగర్‌లో లాంఛనంగా ప్రారంభమైన ఈ పథకం కింద ఒక్కో గొర్రె లేదా మేకకు రూ.3వేల బీమా రక్షణ లభిస్తుంది. ఇందుకు సంబంధించి మొత్తం ప్రీమియం రూ.88 కాగా,పెంపకందారుడు కేవలం రూ.13 చెల్లిస్తే సరిపోతుంది. మిగిలిన రూ.75లను ప్రభుత్వమే భరించి నిరుపేద కాపరులపై భారం పడకుండా చూసింది.గత ప్రభుత్వాల నిర్లక్ష్యంతో నష్టపోయిన గొర్రెల కాపరుల సమస్యలను గుర్తించి,వారి తరఫున ప్రభుత్వ విప్,పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ప్రత్యేక చొరవ తీసుకున్నారని నేతలు కొనియాడారు. ఈ సమస్యను పశు సంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి,సీఎం ఎ. రేవంత్ రెడ్డిల దృష్టికి తీసుకువెళ్లి ఒప్పించడంలో ఆయన చూపిన చొరవను యాదవ,కురుమ వర్గాలు ఎప్పటికీ గుర్తుంచుకుంటాయని పేర్కొన్నారు.పథకం అమలులో కృషి చేసిన ఫెడరేషన్ చైర్మన్ సరిత,ఎండీ సుబ్బారాయుడులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ పథకం ప్రతి గ్రామంలోని అర్హులైన పెంపకందారులందరికీ సులభంగా అందేలా అధికారులు క్షేత్రస్థాయిలో అవగాహన సదస్సులు నిర్వహించాలని సంఘం నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పర్స బక్కయ్య,పెగడ రమేష్,తాత రాజు,సామ తిరుపతి,ఉప్పరి శ్రీనివాస్,ఉడుత పర్వతాలు,అట్ల సాగర్,నాగరాజు,సర్పంచులు గోగు రాజయ్య,మాధరవేణి మల్లేష్,ధారవేణి పోషన్న,దాడి చంద్రమౌళి,దాడి రవి,తాత సదానందం,అసరీ రాయమల్లు,నర్రా కుమార్,గట్టయ్య,బొద్దు చంద్రయ్య,వినోద్,శ్రీనివాస్,రాజేశం, పొలవేని కుమార్,మేకల కుమార్,దాడి కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

అలుపెరగని ఉద్యమశీలి కొండా లక్ష్మణ్ బాపూజీ

-జిల్లా ఇంచార్జి బీసీ అభివృద్ధి అధికారి రవీందర్



పెద్దపల్లి,సెప్టెంబర్ 27: (ప్రజాకలం జిల్లాప్రతినిధి)


ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకు అవిరళ కృషి చేసిన అలుపెరగని పోరాట యోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని జిల్లా ఇంచార్జి బీసీ అభివృద్ధి అధికారి రవీందర్ అన్నారు.ఆదివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకల్లో జిల్లా ఇంచార్జి బీసీ అభివృద్ధి అధికారి రవీందర్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం కొండా లక్ష్మణ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.జిల్లా ఇంచార్జి బీసీ అభివృద్ధి అధికారి రవీందర్ మాట్లాడుతూ నిజాం పరిపాలన నుండి స్వాతంత్రం,దాని తర్వాత కూడా ఒక రూపం ఇవ్వాలని ప్రత్యేక తెలగాణ రాష్ట్ర సాధన కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ పోరాటం చేశారని, మన రాష్ట్రాన్ని కష్టపడి అభివృద్ధి చేసుకొని వారి ఆశయాలను నెరవేర్చాలని అన్నారు. మాటలకు మాత్రమే పరిమితం కాకుండా,తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కొరకు మంత్రి పదవిని సైతం1969 ఉద్యమ సమయంలో రాజీనామా చేసిన త్యాగశీలి కొండా లక్ష్మణ్ బాపూజీ అని,అటువంటి మహనీయుల త్యాగాల ఫలితాలు నేటి తరానికి బంగారు బాటలు వేశాయన్నారు.కొండా లక్ష్మణ్ బాపూజీ సామాజిక అభ్యున్నతి కొరకు కృషి చేసిన మహనీయుడని,ఆనాటి పరిస్థితులను ఎదుర్కొని న్యాయవాదిగా పేదలకు ఉచిత న్యాయ సేవలు అందిం చారని అన్నారు. హైదరాబాద్ రాష్ట్రంలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శాసన సభ్యులుగా సేవలు అందించారని, మలిదశ ఉద్యమానికి వేదిక అందించారని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు నిరంతరం శ్రమించిన మహనీయుల జయంతిని అధికారికంగా నిర్వహించడం సంతోషకరమని అన్నారు.తెలంగాణ ఏర్పాటులో కొండా లక్ష్మణ్ బాపూజీ కృషిని గుర్తించి ప్రభుత్వం ఉద్యానవన విశ్వవిద్యాలయానికి ఆయన పేరు పెట్టిందని,అధికారికంగా జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తుందని తెలిపారు.కొండా లక్ష్మణ్ బాపూజీ తన జీవితంలో సమాజ శ్రేయస్సు కోసం అనేక త్యాగాలు చేశారని,ఆ స్ఫూర్తి మనమంతా తీసుకొని ముందుకు సాగాలని,ఆయన కీర్తిని,చేసిన వనులను ప్రజలలోకి విస్తృతంగా తీసుకొని వెళ్లాలని అన్నారు. అంతకు ముందు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకొని వివిధ సంఘాల ప్రతినిధులు ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు,పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు,ఇతర ప్రజా ప్రతినిధులు,వడ్డెర్ల సంఘం,బి.సి.కుల భాందవులు,వివిధ కుల సంఘాల ప్రతినిధులు,అన్ని శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏ.ఓ సిబ్బంది,ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

కొండ లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధనకు కృషి చేయాలి

-త్వరలోనే ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ 9 అడుగుల భారీ విగ్రహం
-జిల్లా బీసీ జేఏసీ చైర్ పర్సన్,బీఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష

పెద్దపల్లి: సెప్టెంబర్ 27:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

తెలంగాణ తొలి,మలి దశ ఉద్యమాల్లో కీలక పాత్ర పోషించి,వెనుకబడిన వర్గాల హక్కుల పరిరక్షణ కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు ఆచార్య



కొండ లక్ష్మణ్ బాపూజీ అని బీసీ జేఏసీ చైర్మన్,బీఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష కొనియాడారు.బాపూజీ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దాసరి ఉష మాట్లాడుతూ బాపూజీ చేసిన త్యాగాలు,చూపిన ఆశయాలు నేటి తరానికి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు.ఆయన కన్న కలలను సాకారం చేయడమే నిజమైన నివాళి అని అన్నారు.తమ హక్కుల సాధన, ఆత్మగౌరవం కోసం బీసీలందరూ ఏకతాటిపైకి వచ్చి ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని ఆమె పిలుపునిచ్చారు.బాపూజీ సేవలను,ఉద్యమ స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు గుర్తుచేసేలా పెద్దపల్లి నియోజకవర్గంలో త్వరలోనే 9 అడుగుల కొండ లక్ష్మణ్ బాపూజీ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించనున్నట్లు వెల్లడించారు. బహుజనుల అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మీడియా ఇన్ఛార్జ్ మాలిక్,స్థానిక ప్రజాప్రతినిధులు,వివిధ సంఘాల నాయకులు,మేధావులు,కళాకారులు,కులసంఘాల ప్రతినిధులు,ప్రజలు పాల్గొన్నారు.

వరంగల్ ఎయిర్‌పోర్టుకు కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టాలి

పద్మశాలి నాయకులు చౌటపల్లి తిరుపతి డిమాండ్



గొల్లపల్లి సెప్టెంబర్ 27
ప్రజా కలం ప్రతినిధి

వరంగల్‌లో ఏర్పాటు చేయనున్న నూతన ఎయిర్‌పోర్టుకు స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ మలి దశ ఉద్యమానికి స్ఫూర్తినిచ్చిన మహనీయుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టాలని గొల్లపల్లి మండల పద్మశాలి సంఘం నాయకులు చౌటపల్లి తిరుపతి డిమాండ్ చేశారు. 1942లో జరిగిన క్విట్ ఇండియా ఉద్యమంలో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడి జైలు జీవితం గడిపిన బాపూజీ, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా, తెలంగాణ విముక్తి కోసం అలుపెరగని పోరాటం చేశారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన మంత్రి పదవిని సైతం తృణప్రాయంగా త్యాగం చేసిన గొప్ప త్యాగశీలి కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. తెలంగాణ సమాజం కోసం జీవితాంతం పోరాడిన ఆయన సేవలకు గుర్తింపుగా, వరంగల్‌లో ఏర్పాటు చేయనున్న నూతన ఎయిర్‌పోర్టుకు స్వర్గీయ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ఎయిర్‌పోర్ట్ గా నామకరణం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని చౌటపల్లి తిరుపతి కోరారు. బాపూజీ ఆశయాలు, త్యాగాలు భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలిచేలా ఆయన పేరును వరంగల్ ఎయిర్‌పోర్టుకు పెట్టడం సముచిత గౌరవంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

చదవడం, రాయడం నేర్చుకోవాలి

మున్సిపల్ చైర్మన్ మైలరపు లింబాద్రి.

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి సెప్టెంబర్ 27(ప్రజా కలం): స్వయం సహాయక సంఘాల సభ్యులు చదవడం, రాయడం నేర్చుకోవాలని మెటపల్లి మున్సిపల్



చైర్మన్ మైలరపు లింబాద్రి సూచించారు. జిల్లాలోని ఐదు మున్సిపాలిటీలలో మెప్మా ఆధ్వర్యంలో ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా అర్బన్ స్వయం సహాయక సంఘాల సభ్యులకు అసైన్‌మెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మెట్పల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ మైలారపు లింబాద్రి మాట్లాడుతూ సభ్యులందరూ చదవడం, రాయడం నేర్చుకోవాలని సూచించారు. ఇప్పటి వరకు వేలిముద్ర వేసే వారు ఇకపై సంతకం చేసే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ ఉల్లాస్ పథకంలో చేరి అక్షరాస్యులుగా మారాలని పిలుపునిచ్చారు.ఇంటికి వెలుగు ఇల్లాలు అనే భావనతో మహిళలు చదువు నేర్చుకుంటే కుటుంబంలోని ప్రతి ఒక్కరూ అక్షరాస్యులయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు. మహిళల అక్షరాస్యత కుటుంబాల అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు.



తహశీల్దార్ కార్యాలయాల నిర్మాణానికి ప్రభుత్వ అనుమతి..

మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

వెల్గటూర్, సెప్టెంబర్ 27, ప్రజాకలం, ప్రతినిధి :

నాగర్ కర్నూల్ జిల్లాలో ఆర్డీవో కార్యాలయంతో పాటుగా, రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన వివిధ జిల్లాలల్లోని ఏడు మండలాలకు నూతన తహశీల్దార్ కార్యాలయ భవనాల నిర్మాణాలకోసం ప్రభుత్వం నిధులను మంజూరు చేసినట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రకటన ద్వారా తెలిపారు. ఈ మేరకు జగిత్యాల జిల్లాలోని బీర్పూర్, బుగ్గారం మండలాల్లో నూతన తహశీల్దార్ కార్యాలయాల నిర్మాణం జరగనున్నట్లు పేర్కొన్నారు. రెవెన్యూ (డీవీ. సీఎంఆర్ఎఫ్) శాఖ జీవో ఆర్టీ నెం.597ను విడుదల చేసినట్లు వివరించారు .

తెలంగాణలో పరిపాలనా సౌలభ్యాన్ని మెరుగు పరిచేందుకోసం ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. జగిత్యాల జిల్లాతోపాటు పలు జిల్లాల కలెక్టర్ల నుంచి వచ్చిన ప్రతిపాదనల మేరకు ప్రభుత్వం నిర్ణయం తీసుకొని కార్యాలయాల నిర్మాణం కోసం నిధులను మంజూరు చేసినట్లు పేర్కొన్నారు.

భార్య ఉండగానే.. భర్త రెండవ పెళ్లి

గొల్లపల్లి పోలీసులను ఆశ్రయించిన బాధితురాలు

గొల్లపల్లి, సెప్టెంబర్ 27, ప్రజా కలం, ప్రతినిధి

భార్యతో వివాహ సంబంధం కొనసాగుతుండగానే భర్త మరొక మహిళను వివాహం చేసుకున్నాడన్న వార్త గొల్లపల్లి మండలంలో చర్చనీయాంశంగా మారింది. బాధితురాలు, గ్రామస్తులు తెలిపిన



వివరాలిలా ప్రకారం జగిత్యాల జిల్లా, గొల్లపల్లి మండల కేంద్రానికి చెందిన ఓ యువకుడు మండలంలోని గుంజపడుగు గ్రామానికి చెందిన ఓ అమ్మాయిని నాలుగు సంవత్సరాల క్రితం పెద్దలు కుదిర్చిన వివాహం చేసుకున్నాడు. ఈ క్రమంలో వారి జీవితం కొన్ని నెలల పాటు సాఫీగానే సాగింది. కాగా గత కొన్ని రోజులుగావారి ఇద్దరి మధ్య మనస్పర్ధలు ఏర్పడి గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో సదరు వివాహిత భర్తకు దూరంగా, తల్లిదండ్రుల ఇంటి వద్ద ఉంటుంది. ఇదే అదనుగా భావించిన ఆమె భర్త మరొక అమ్మాయిని ప్రేమ పేరుతో, రెండవ పెళ్లి చేసుకున్నట్లు బాధితురాలు తెలిపింది. ఆదివారం తనకు న్యాయం చేయాలంటు భర్త ఇంటి ఎదుట బైటాయించి నిరసన చేపట్టింది.అనంతరం గొల్లపల్లి పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఇద్దరి మధ్య జరిగి సంఘటనలను పోలీసులకు వివరించింది. తాను ఉండగానే తన భర్త రెండవ వివాహం చేసుకున్నాడని తనకు న్యాయం చేయాలని కోరింది.

తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రదాత కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళి

నిర్మల్ సెప్టెంబర్ 27 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి సెప్టెంబర్)

కుంటాల మండలంలోని కల్లూర్ గ్రామంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం బాపూజీ చేసిన పోరాటం, త్యాగాలు చిరస్మరణీయమన్నారు. తెలంగాణ ప్రజల హక్కులు, ఆత్మగౌరవం కోసం ఆయన తన జీవితాన్ని అంకితం చేశారని పేర్కొన్నారు. బాపూజీ ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



ఎస్సీ విభాగం జిల్లా బాధ్యతలు..

బోసి బిడ్డకు ఘన సత్కారం


తానూర్, సెప్టెంబర్ 27(ప్రజా కలం): నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షుడిగా ఉత్తం బాలేరావును నియమించిన సందర్భంగా తానూర్ మండలం బోసి గ్రామంలోని పెద్దలు, గ్రామస్థులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉత్తం బాలేరావు మాట్లాడుతూ.. శ్రీ వరసిద్ధి కర్ర వినాయకుడి దివ్య ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం జిల్లా ఉ



పాధ్యక్షుడిగా తనకు బాధ్యతలు అప్పగించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. మాజీ ఎమ్మెల్యే జి. విఠల్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని ప్రజలకు సేవ చేయడం ద్వారా నిలబెట్టుకుంటానని తెలిపారు. రజక సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుంకిట పోశెట్టి మాట్లాడుతూ ప్రజాసేవలో నిరంతరం కష్టపడుతున్న ఉత్తం బాలేరావు సేవలను కాంగ్రెస్ పార్టీ గుర్తించి జిల్లా స్థాయి బాధ్యతలు అప్పగించడం అభినందనీయమన్నారు. బోసి గ్రామానికి చెందిన వ్యక్తికి జిల్లా స్థాయిలో బాధ్యతలు దక్కడం సంతోషకరమని గ్రామ వీడీసీ అధ్యక్షుడు బాలాజీ అన్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులు ఉత్తం బాలేరావుకు అభినందనలు తెలియజేస్తూ భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వీడీసీ ఉపాధ్యక్షుడు మాములవార్ గంగాధర్, బాయి నాగేశ్, పవన్ పాండే మహారాజ్, వార్డు సభ్యుడు బుట్టి ప్రసాద్, టక్కన్ హన్మాండ్లు, మహాలింగి శివదాస్, కొత్తూరు శంకర్, లోసరం ముత్యం, బ్యాగల్ రఘునాథ్, దివిశి నర్సింలు, ఎమ్మాయి నాగప్ప, డీలర్ నర్సయ్య, విశ్వనాథ్, అర్డాపూర్ ప్రసాద్, ఉజగిరి సాయినాథ్, బ్యాగల్ హన్మాండ్లు, మహేష్, గైక్వాడ్ సాయినాథ్, ఆసం మాధవ్ తదితరులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

బోండ్రేట్ మహిళా సంఘాలకు శిక్షణ తరగతులు, పరీక్ష నిర్వహణ

తానూర్, సెప్టెంబర్ 27(ప్రజా కలం): మండలంలోని బోండ్రేట్ గ్రామంలో ఆదివారం మహిళా సంఘాల మహిళలకు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించి, అనంతరం పరీక్ష రాపించారు. మహిళల్లో నైపుణ్యాలు పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం సాగింది. ఇందులో గ్రామ సర్పంచ్ రవీందర్ పాటిల్ షిండే, ఐకేపీ సభ్యురాలు రాణి, బీజేపీ నాయకుడు నాగేందర్ పటేల్ తో పాటు పలువురు స్థానిక మహిళలు, ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



అట్టహాసంగా అంతర్జాతీయ పర్యాటక దినోత్సవ వేడుకలు.

ఖమ్మం, సెప్టెంబర్ 27(ప్రజా కలం న్యూస్) స్థానిక లకారం ట్యాంక్ బండ్ ప్రాంగణంలో అంతర్జాతీయ పర్యాటక దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా, అట్టహాసంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి జిల్లా అటవీ అధికారి అనూజ్ అగర్వాల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.హౌ అంతర్జాతీయ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన యువ స్కూల్, యువ కాలేజ్ పోటీల్లో గెలుపొందిన పాఠశాలలు, కళాశాలల విద్యార్థినీ విద్యార్థులకు జిల్లా అటవీ అధికారి బహుమతుల ప్రదానం చేశారు.

వేడుకల్లో కళాకారులు, విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

వేడుకల్లో భాగంగా తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులచే సంగీత విభావరి, న్యూ విజన్ హైస్కూల్ విద్యార్థిని భాగ్య సాన్వి బృందంచే శాస్త్రీయ స్వాగత నృత్యం, జాతీయ నృత్యకారిణి లక్ష్మణ్యచే శాస్త్రీయ నృత్య ప్రదర్శన, టీజీఎస్ డబ్ల్యూడీసీ చెందిన శ్రీకళ అండ్ టీమ్ (10 మంది)చే జానవద వేళవింవు (TSWRS టీజీ డబ్ల్యూఆర్ఎస్ కుసుమంచికి చెందిన చిన్మయి బృందంచే సెమీ క్లాసికల్ డ్యాన్స్, దుర్గచే శాస్త్రీయ నృత్యం ప్రేక్షకులు ఎంతో ఉత్సాహంగా తిలకించారు.

ఈ వేడుకల్లో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు, జిల్లా టూరిజం అధికారి సుమన్ చక్రవర్తి, వివిధ శాఖల అధికారులు, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణమహోత్సవం సాక్షిగా మామిడి రాజు కు సన్మానం



నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) సెప్టెంబర్ 27: ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం (ఏఐఏయుఎస్) స్వర్ణమహోత్సవంలో జర్నలిస్ట్, ఏఐఏవైఎస్ మోర్తాడ్ మండలం అధ్యక్షులు మామిడి రాజు గారిని ఘనంగా సన్మానించారు. ఏఐఏయుఎస్ వ్యవస్థాపకులు ఎస్ఎస్ఆర్ భూపతి, జాతీయ కోఆర్డినేటర్ ఎస్. వరుణ్ కుమార్ చేతుల మీదుగా "నీలి కండువ" కప్పి రాజు గారిని సత్కరించారు.

గతంలో రాజు చేసిన యాక్టివిటీస్, సంస్థ ఇమేజ్ డెవలప్ చేయడానికి చేసిన కృషిని పరిగణలోనికి తీసుకోని గౌరవించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో సంఘం కార్యకలాపాల్ని మరింత విస్తృతంగా చేపడతా మని హామీ ఇచ్చారు. ఈ మేరకు రాష్ట్రం నుంచి వచ్చిన పలు జిల్లాల ముఖ్యమైన నాయకుల్ని కూడా సత్కరించారు. ఐతే ఈ సంస్థ గత యాభై ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం హైద్రా బాద్ సామ్రాట్ కాంప్లెక్స్ లోని అంబేద్కర్ రిచర్చ్ సెంటర్ లో అన్ని జిల్లాల నాయకులు కార్యకర్తల మధ్య సదస్సు జరిగింది. అందులో 50ఏళ్ల పాటు సంస్థ చేపట్టిన కార్యక్రమాలపై సుదీర్ఘంగా చర్చ, భావి కార్యక్రమాలపై ఉమ్మడిగా పలు తీర్మానాలు చేశారు.

విద్యార్థుల సమస్యల పరిష్కారంలో పీడీఎస్‌యూ ముందుండాలి

-జిల్లాలో బలమైన విద్యార్థి ఉద్యమాన్ని నిర్మించాలి

- సంఘం మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.సుధాకర్

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) సెప్టెంబర్ 27:

విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో పీడీఎస్‌యూ (PDSU) ఎల్లప్పుడూ ముందుండాలని ఆ సంఘం మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.సుధాకర్ పిలుపునిచ్చారు. ఆదివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కోటగల్లీలో గల శ్రామిక భవన్ లో "పీడీఎస్‌యూ నిర్మాణం – పని విధానం" అనే అంశంపై నిర్వహించిన స్టడీ సర్కిల్ సమావేశంలో ఆయన ముఖ్య వక్తగా మాట్లాడారు. జిల్లాలో బలమైన విద్యార్థి ఉద్యమాన్ని నిర్మించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలను బలమైన ఉద్యమాలతో తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ విద్యా సంస్థల బలోపేతానికి, ప్రైవేటు విద్యాసంస్థల్లో జరుగుతున్న ఫీజుల దోపిడీకి వ్యతిరేకంగా పీడీఎస్‌యూ శ్రేణులు నిరంతరం పోరాడాలన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ కాలేజీలు, హాస్టళ్లలో మౌలిక సౌకర్యాల కొరత తీవ్రంగా ఉందని, వీటి పరిష్కారానికి తగిన కార్యాచరణతో ముందుకు వెళ్లాలని సూచించారు. భగత్ సింగ్, జార్జిరెడ్డిల త్యాగాల పోరాట స్ఫూర్తిని కొనసాగించాలన్నారు. విద్యార్థులు కేవలం తమ సమస్యలకే పరిమితం కాకుండా, సమాజంలోని ప్రజా సమస్యలను కూడా అధ్యయనం చేస్తూ.. వాటి పరిష్కారానికి జరిగే పోరాటాలకు మద్దతుగా నిలవాలని కోరారు. పీడీఎస్‌యూ శ్రేణులు ఇటు చదువుల్లోనూ, అటు ఉద్యమాల్లోనూ చురుకుగా రాణించాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కర్క గణేష్, ఎల్. అనిల్, జిల్లా ఉపాధ్యక్షులు వైష్ణవి, నితిన్, జిల్లా సహాయ కార్యదర్శి సృజన్, జిల్లా నాయకులు మున్నా, మని తేజ, దీపిక, సుష్మ, శ్రావణి, సంజయ్, హేమాంజలి, అరవింద్, భాను, రేణుక, శ్రీశాంత్ తదితరులు పాల్గొన్నారు.



VDCల రద్దుకు కృషి చేయాలి

బాంసెఫ్ జాతీయ అధ్యక్షుడు వామన్ మేశ్రంకు

తాళ్లరాంపూర్ బాధితుల వినతి

రాజ్యాంగబద్ధంగా పోరాడతామని హెచ్చరిక

నిజామాబాద్, సెప్టెంబరు 27 (ప్రజాకలం ప్రతినిధి):

గ్రామాభివృద్ధి కమిటీల (VDC) పేరుతో కొనసాగుతున్న సామాజిక బహిష్కరణ, వివక్షను అరికట్టాలని తాళ్లరాంపూర్ గ్రామానికి చెందిన బాధితులు కోరారు. ఎణజలను రద్దు చేసేలా చర్యలు తీసుకోవాలని బాంసెఫ్ జాతీయ అధ్యక్షుడు వామన్ మేశ్రంను వారు విజ్ఞప్తి చేశారు.



ఆదివారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన జాతీయ మహాసభలో వామన్ మేశ్రంను కలిసి తమ సమస్యలను వివరించారు.

అండగా ఉంటాం..

బాధితుల సమస్య పరిష్కారానికి బాంసెఫ్, ఐఎల్పీఏ (ILPA)ల ద్వారా పూర్తి అండగా ఉంటామని వామన్ మేశ్రం హామీ ఇచ్చారు. సామాజిక బహిష్కరణ, వివక్ష వంటి ఘటనలకు ప్రభుత్వం తావివ్వడం ఆందోళనకరమని అన్నారు. పాలన మనుస్మృతి ఆధారంగా సాగుతున్నట్లు సంకేతాలు కనిపిస్తున్నాయని విమర్శించారు. ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోకపోతే రాజ్యాంగం కల్పించిన హక్కుల పరిరక్షణ కోసం బాంసెఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో బాధితులు దిబ్బ సుదర్శన్, నర్సా గౌడ్, నారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వయసుతో పనిలేదు.. చదువుపై మక్కువ

-తిమ్మాపూర్‌లో ఘనంగా 'ఉల్లాస్' పరీక్ష

అక్షరాస్యతతోనే ఆత్మవిశ్వాసం: సర్పంచ్ పుప్పాల నరేష్

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) సెప్టెంబర్ 27:

గ్రామంలో సంపూర్ణ అక్షరాస్యత సాధించడమే లక్ష్యంగా ఆదివారం మోర్తాడ్ మండలంలోని తిమ్మాపూర్‌లో కేంద్ర ప్రభుత్వ 'ఉల్లాస్' (నవ భారత్ సాక్షరతా కార్యక్రమం) ఆధ్వర్యంలో అక్షరాస్యతా పరీక్ష ఘనంగా నిర్వహించారు. ఈ పరీక్షకు గ్రామానికి చెందిన



సుమారు 100 మంది నిరక్షరాస్యులు అత్యంత ఉత్సాహంగా హాజరై తమ అక్షర ప్రతిభను నిరూపించుకున్నారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సర్పంచ్ పుప్పాల నరేష్ పరీక్షా సరళిని స్వయంగా పరిశీలించి, అభ్యర్థులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వయసుతో సంబంధం లేకుండా చదువుకోవాలనే తపనతో పరీక్షకు హాజరైన ప్రతి ఒక్కరినీ అభినందించారు. అక్షరాస్యతతోనే వ్యక్తిగత వికాసం సాధ్యమవుతుందని, సమాజంలో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని పేర్కొన్నారు. తాను ఒక న్యాయవాది అయినప్పటికీ, చదువు గొప్పతనాన్ని నిరంతరం గుర్తిస్తానని.. ప్రతి ఒక్కరూ చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. గ్రామంలోని నిరక్షరాస్యులందరూ అక్షరాస్యులుగా మారడమే తమ ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ సీసీ మహేందర్, మహిళా సీఏలు అవంతి, వరలక్ష్మి, గంగామణి, రాణి, విద్యా వాలంటీర్లు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పరీక్షను విజయవంతం చేశారు. కార్యక్రమ విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ సర్పంచ్ పుప్పాల నరేష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

అక్షర దీప్తి.. వేల్పూర్‌లో 'ఉల్లాస్' విజయవంతం!

లక్ష్యాన్ని మించి పరీక్ష రాసిన మహిళలు

జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలిచిన మండలం



నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) సెప్టెంబర్ 27:

మహిళలు అక్షరాస్యత సాధించి, ఉన్నత విద్యను అభ్యసిస్తే సమాజంలో వారి కుటుంబాలు ఆర్థికంగా ఎంతగానో ఎదుగుతాయని సెర్ప్ ఏపిఎం బత్తుల మాణిక్యం స్పష్టం చేశారు.మండల పరిధిలో నిరక్షరాస్యులైన మహిళలకు ప్రాథమిక విద్యను అందించే లక్ష్యంతో సెర్ప్ ఆధ్వర్యంలో చేపట్టిన 'అమ్మకు అక్షరమాల' (ఉల్లాస్) కార్యక్రమం మండలంలో అత్యంత విజయవంతమైందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. మండలంలో మొత్తం 1,271 మంది నిరక్షరాస్యులకు పరీక్షలు నిర్వహించాలని తొలుత లక్ష్యంగా నిర్ణయించగా.. ఆ సంఖ్యను మించి మొత్తం 1,288 మంది మహిళలు అత్యంత ఉత్సాహంగా ఉల్లాస్ పరీక్షకు హాజరయ్యారు. దీంతో జిల్లా వ్యాప్తంగా అత్యధిక భాగస్వామ్యంతో వేల్పూర్ మండలం ప్రథమ స్థానంలో నిలిచి రికార్డు సృష్టించిందని ఆయన పేర్కొన్నారు.మండలంలో ఉల్లాస్ పరీక్షల నిర్వహణ తీరును వేల్పూర్ ఎంపీడీవో రఘురాం పచ్చల పర్యవేక్షించారు. శనివారం మండల పరిధిలోని నడుకుడ, మోతే గ్రామాల్లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను ఆయన క్షేత్రస్థాయిలో సందర్శించి తనిఖీ చేశారు. పరీక్షలు జరుగుతున్న తీరును, లబ్ధిదారుల హాజరును పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. గ్రామీణ ప్రాంత మహిళలు చదువు పట్ల ఇంతటి ఆసక్తిని చూపించడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో మండల సీసీలు మురళి, సాయన్న, సరళ, లక్ష్మి, సునీత, మహిళా సంఘాల ఓబీలు, వీఓఏ (ఎఫ్ఎ)లు, బుక్ కీపర్లు మరియు పరీక్ష రాసిన మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **KALAKONDA RAMAKRISHNA**, Printed at **TEJOMAI PUBLICATION**, H.No. 2-24/98/BLN Colony, IDA Uppal Medchal-Malkajgiri, Hyderabad, Telangana-50013
Published from H.No.10-1-7, Bada Bazar, Beside Pothalingaiah Temple, Azam Raod, Nizamabad,TS -503001 TELANGANA - 503001.
Editor: **KALAKONDA RAMAKRISHNA**, **PRGI.No. TELTEL/2010/33275,** Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com